

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జగన్ ప్రవర్తన చూస్తుంటే వ్యాపారాన్ని రాజకీయం చేస్తున్నారు. ఏపీని డ్రగ్స్ అడ్డాగా వైసీపీ మార్చింది. తప్పు చేసి ప్రతిపక్షాలపై నెట్టుతున్నారు. గంజాయి, డ్రగ్స్‌పై మొదట్నుంచి టీడీపీ పోరాడుతోంది. గంజాయిపై పోరాడుతుంటే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారు. విశాఖ డ్రగ్స్‌తో వైసీపీ నేతలకు సంబంధాలున్నాయి.

- నారా చంద్రబాబునాయుడు



## టీడీపీతో మాదిగలది శాశ్వత బంధం

**టీడీపీ గెలుపునకు మాదిగలే కీలకం: చంద్రబాబు**

2



## 27 నుంచి ప్రజాగళం

'ప్రజాగళం' పేరిట తెలుగుదేశం అధినేత చంద్రబాబు నిర్వహించనున్న విస్తృత ఎన్నికల ప్రచార యాత్రకు ముహూర్తం నిర్ణయమైంది. నేడు, రేపు కుప్పం నియోజకవర్గ ప్రజలను కలవనున్న చంద్రబాబు, 27నుంచి ఎన్నికల ప్రచార సభలు నిర్వహిస్తారు. సభలు, రోడ్‌షోలతో రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. ఐదు రోజుల పాటు విస్తృత ప్రచారాన్ని నిర్వహించనున్నారు.

- వివరాలు 3 పేజీలో..

# మతిమాలిన వ్యక్తి ముఖ్యమంత్రా!?



మానసిక సమతుల్యత పాటించలేని వ్యక్తులు చట్టసభలలో అడుగుపెట్టడానికి అనర్హులంటూ 191, 102 రాజ్యాంగ అధికరణాలు ఘోషిస్తున్నపుడు -అంతకుమించి భిన్న ప్రవర్తన ప్రదర్శించే మానసిక దుర్బలులు పాలక పీఠంపై కూర్చోవడానికి అర్హులా? వివేకాన్ని విస్మరించి, విచక్షణ కోల్పోయిన వ్యక్తులు -ప్రజాశ్రేయస్సుకు దోహదపడే చట్టాలను రూపొందించగలరా? ఇదీ -రాష్ట్రంలో రాజ్యాంగ, రాజకీయ నిపుణుల మధ్య నలుగుతోన్న ప్రశ్న. అసలు -రాజ్యాంగం ఏంచెప్తోంది? దాని ఉద్దేశ్యం వెనుక నిగూఢత ఏమైవుంటుంది?

- మానసిక వైకల్యం ఉన్నవారికి విచక్షణా శక్తి ఉండదు
- వారి మాటల, చేతల పర్యావసానాలు తెలియవు
- వారి నిర్వాకాలను సమర్థించుకోలేరు
- రాజ్యాంగం ప్రకారం అలాంటివారు ఎమ్మెల్యేగా కొనసాగటానికి అనర్హులు
- మరి.. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండొచ్చా?

2

68 కౌంట్‌డౌన్ **కామెంట్రీ**



రాష్ట్రంలో యువతంతా జగన్ వైపే ఉన్నారట. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెనతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందట వైసీపీ. వార్డు సచివాలయాలలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత మాదేనంటూ కడుపుమంటతోవున్న యువతను నిర్లజ్జగా దువ్వుతోంది వైసీపీ.

ఇటు వైపూ అటు వైపూ
యువతంతా జగనువైపు!
సిగ్గులేని సొల్లు చెప్పు
భజనబృందమదో టైపు!

రాష్ట్ర యువత వస్తోందీ
'మేమంతా సిద్ధమని'!
అదనుచూసి ఫ్యానరెక్క.
విరిచి పోగు పెడదామని!!

నేలబారు పథకాలలో
పొంగిపొర్లు 'దీవెన'లు!
భవిత దారి చూపలేని
పిట్టల దొర కబుర్లు!!

చాలు చాలు జలగన్నా
కోట దాటు మాటలు..!
మేలుకొంది నవయువత
రాయనుంది.. కొత్త చరిత!!

-మహాదేవ

*తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతోనే*

# తనిఖీల పేరిట ఇబ్బందులు!

- డీజీపీకి టైమ్ దగ్గర పడింది!
- ఎమ్మెల్సీ అనంతబాబే డ్రగ్ కింగ్
- వైసీపీ నేతల వేధింపులతోనే చేనేత కుటుంబం ఆత్మహత్య
- మీ బిడ్డలా ఆశీర్వదించండి... మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- నియోజకవర్గ రచ్చబండ సభల్లో యువనేత లోకేష్

4



## రాష్ట్రానికి గ్యాంబ్లింగూ తేవాలని చూశారు: లోకేష్

5

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సజ్జల

- ప్రభుత్వ సలహాదారు పోస్టు నుండి తొలగించండి
- కేంద్ర ఎన్నికల సంఘానికి కె.అచ్చెన్నాయుడు లేఖ

3

## కూటమి భాగస్వాముల గెలుపు గుర్రాలు!

- ఆరు లోక్‌సభ స్థానాలకు ప్రకటించిన బీజేపీ
- 18 అసెంబ్లీ స్థానాలకు ప్రకటించిన జనసేన

ఏపీనుంచి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగే అభ్యర్థులను కూటమి భాగస్వామి బీజేపీ ఆదివారం రాత్రి ప్రకటించింది. పొత్తులో భాగంగా దక్కిన ఆరు లోక్‌సభ స్థానాలకూ అభ్యర్థులను ఐదో జాబితాలో ప్రకటిస్తూ -ఏపీ అసెంబ్లీ అభ్యర్థులను సోమవారం ప్రకటించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. అదే సమయంలో కూటమిలోని మరో భాగస్వామి జనసేన -18 అసెంబ్లీ సెగ్మెంట్లకు అభ్యర్థులను ప్రకటించింది. అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షిణ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

(పూర్తి వివరాలు 3లో)

### చేనేత కుటుంబానికి చంద్రబాబు అండ

**నేడు టీడీపీ కమిటీ పరామర్శ**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుశారం కడప జిల్లా ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరంలో వైసీపీ నాయ కుల ధనదాహంతో బలవన్మ రణానికి పాల్పడిన చేనేత కుటుంబ సభ్యులను ఈరోజు టీడీపీ కమిటీ పరామర్శించి భరోసా ఇవ్వనుంది. ఈ కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన బాబు, రాష్ట్ర తోగాట సాధికార కన్వీనర్ మడకచక్రధర్ ఉన్నారు. వీరంతా కలిసి వెళ్లి ఆత్మహత్య చేసుకున్న కుటుంబ సభ్యులను పరా మర్శించి భరోసా ఇవ్వను న్నారు. కాగా ఆత్మహత్య చేసు కున్న చేనేత కుటుంబానికి చెందిన.. సుబ్బారావు పెద్ద కుమార్తె నిత్యతో టీడీపీ అధినేత చంద్రబాబు ఫోన్‌లో మాట్లా డారు. నిత్య చదువుకొని స్థిరపడే వరకు అండగా ఉంటానని చంద్రబాబు భరోసానిచ్చారు.



# టీడీపీతో మాదిగలది శాశ్వత బంధం

## టీడీపీ గెలుపునకు మాదిగలే కీలకం: చంద్రబాబు

## చంద్రబాబును కలిసి ఎన్డీయేకు మద్దతు ప్రకటించిన మంద కృష్ణ మాదిగ

ఆమరావతి, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీతో మాదిగలది శాశ్వత బంధం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాదిగ వర్గ ప్రజల అభ్యున్నతికి మొదటి నుంచీ పనిచేసిన పార్టీ తెలుగు దేశం అని అన్నారు. తెలుగుదేశం విజయంలో మాదిగలు కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలో టీడీపీ అధినేతతో మందకృష్ణ మాదిగ, ఎంఆర్పీఎస్ నేతలు భేటీ అయ్యారు. చంద్రబాబు నాయుడుకు పలు అంశాలపై వినతిపత్రం ఇచ్చారు. రేపు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని మందకృష్ణ కోరారు. రాజ్యాంగ బద్ధ సంస్థల్లో మాదిగ వర్గానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే అన్ని కార్పొరేషన్‌లలో, నామినేటెడ్ పదవుల్లో మాదిగ వర్గానికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీలకు రద్దు చేసిన అన్ని పథకాలు తిరిగి ప్రారంభించాలని విన్నవించారు. ఎన్డీయేకు తమమద్దతు ఉంటుందని మంద కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 40 ఏళ్లుగా పార్టీని మాదిగ సామాజికవర్గం ఆదరిస్తోందని అన్నారు. అలాంటి మాదిగ వర్గాన్ని పైకి తెచ్చేందుకు తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. తెలుగుదేశం గెలుపు మాదిగల గెలుపు అవుతుందని అన్నారు. ప్రభుత్వంపై తెలుగు దేశం ఎంత గట్టిగా పోరాడుతుందో... అంతకంటే గట్టిగా ఎంఆర్పీఎస్ పోరాటం చేస్తోందని అన్నారు. మాదిగ సామాజికవర్గాన్ని అధికారంలో భాగస్వాములు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగసమస్యలపై చంద్రబాబుతో మంద కృష్ణ ప్రత్యేకంగా చర్చించారు. అధికారంలోకి వచ్చిన తరవాత మాదిగ వర్గానికి న్యాయంచేయాలని కోరారు. దళితులపై వైసీపీ ప్రభుత్వ దమనకాండను ఎదుర్కోవడంలో మందకృష్ణ చేస్తున్న పోరాటాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.





# మతిమాలిన వ్యక్తి ముఖ్యమంత్రా!?

- **మానసిక వైకల్యం ఉన్నవారికి విచక్షణా శక్తి ఉండదు**
- **వారి మాటల, చేతల పర్యావసానాలు తెలియవు**
- **వారి నిర్వాకాలను సమర్థించుకోలేరు**
- **రాజ్యాంగం ప్రకారం అలాంటివారు ఎమ్మెల్యేగా కొనసాగటానికి అనర్హులు**
- **మరి.. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండొచ్చా?**

దేశవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం నెలకొంది. పోటీ చేసే అభ్యర్థుల గుణగణాలను తెలుసుకునే హక్కు ఓటర్లకుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అభ్యర్థుల ఆస్తుల వివరాలే కాదు, నేర చరిత్ర వెల్లడికి నిర్దిష్ట పద్ధతులూ రూపొందించింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం నేరస్థులు చట్టసభలకు అనర్హులు. మరి, పిచ్చోళ్లు చట్టసభల్లో ఉండొచ్చా? విధానపరమైన నిర్ణయాలు తీసుకునే (ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి) స్థానాల్లో కూర్చోవచ్చా? కుదరదంటోంది రాజ్యాంగం. పాలకుల మానసిక స్థితి సరిగా ఉండాలని రాజ్యాంగం స్పష్టం చేసింది. కనుక, రాష్ట్రాన్ని నడిపించే నాయకుడి స్థానంలో కూర్చునే వ్యక్తి మానసిక స్థితిని ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముంది. ముఖ్యమంత్రి మాటలు, చేతలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి పర్యావసానాలను లోతుగా సమీక్షించాల్సి ఉంది. అప్పుడే అతనికి, నడుపుతున్న పార్టీకి తదుపరి ఎన్నికల్లో ఓటు వేయొచ్చో, వేయకూడదో నిర్ణయించుకోవడం సాధ్యమవుతుంది.

### రాజ్యాంగం ఏమంటోంది?

రాజ్యాంగంలోని 191 అధికరణం ప్రకారం 'అన్‌సౌండ్ మైండ్' ఉన్నవారు శాసనసభ, శాసన మండలిలో సభ్యులుగా ఉండటానికి అనర్హులు. 'అన్‌సౌండ్ మైండ్' అనే ఇంగ్లీష్ పదానికి తెలుగులో పలు పర్యాయ పదాలున్నాయి. మతిస్థిమితం లేకపోవటం, చపలచిత్తులు, తమ మాటల, చేతల పర్యావసానాలు గ్రహించలేకపోవడం, తమ నిర్ణయాలను.. వాటి అమలును సమర్థించుకోలేక పోవటం, వింత, విచిత్ర ప్రవర్తన లాటివి. ఇట్టి మానసిక లోపం తీవ్రస్థాయిలో ఉండి దారుణమైన హింస, హత్యలకు పాల్పడటం లేక అంతకుమించిన స్థాయిలో విపరీతంగా ప్రవర్తించే వ్యక్తిని 'సైకో' అంటారు. ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ ఇటువంటి 'మతి' కలిగివున్నారని న్యాయస్థానం నిర్ధారిస్తే అటువంటివారిని చట్ట సభల్లో కొనసాగటానికి అనర్హులుగా ప్రకటించవచ్చని రాజ్యాంగం నిర్దేశించింది. ఇక, 102 అధికరణం ప్రకారం ఇటువంటి విపరీత ధోరణి కలిగిన ప్రజా ప్రతినిధులను లోక్‌సభ, రాజ్యసభల్లో కొనసాగటానికి అనర్హులుగా ప్రకటించవచ్చు.

### రాజ్యాంగం ఉద్దేశం

ఎంతో దీర్ఘాలోచనతో ఎమ్మెల్యేలు, ఎంపీల మానసిక స్థితిని గురించి భారత రాజ్యాంగం నిర్దేశిత ప్రమాణాలను పొందుపరచింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు నిరంతరం ఎంతో బాధ్యతాయుతంగా, సరైన విచక్షణ, వివేకాలతో ప్రజల శ్రేయస్సు కోసం చట్టాలు చేయగలిగిన మానసిక స్థితి కలిగి ఉండేలా చేయటం రాజ్యాంగ ప్రధాన ఉద్దేశంగా వెల్లడవుతోంది. అస్తవ్యస్త, అసంతులన, అరాచక మానసిక ప్రవర్తనతో -ప్రజాశ్రేయస్సుకు ద్రోహం చేసే చట్టాలు చేయటం వీలుకాదని దీని అంతరార్థం.

### ముఖ్యమంత్రి, ప్రధానమంత్రుల మాటేమిటి?

భారత రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు, ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యుల నుంచిగానీ లేక శాసనసభ్యుల చేత ఎన్నుకోబడిన రాజ్యసభ సభ్యుల నుంచే ఎంపికవుతారు. ముఖ్యమంత్రి కూడా ఒక శాసనసభ్యుడే. అదేవిధంగా ప్రధానమంత్రి పార్లమెంటు సభ్యుడే. రాజ్యాంగ అధికరణాలు 191, 102 ప్రకారం శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల మానసిక వైకల్యం ఆధారంగా వారి సభ్యత్వాన్ని రద్దు చేసే నియమం ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రికి కూడా వర్తిస్తుంది అన్నది తేటతెల్లం.

### మరి ఈ ముఖ్యమంత్రి సంగతేమిటి?

విచక్షణారహిత, అనాలోచిత, అరాచక, విధ్వంసక, ప్రజా వ్యతిరేక, భవిష్యత్ వినాశక, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, కార్యక్రమాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరైనా.. అటువంటి ఉన్నత రాజ్యాంగ పదవిలో కొనసాగటానికి అర్హుడా? ముఖ్యమంత్రి స్థానంలో



ఉండి చిత్తచాంచల్య నిర్ణయాలు తీసుకున్నారనడానికి కొన్ని ఉదాహరణలు:

1. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టనష్టాలు తెలుసుకునేందుకు కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్మితమైన 'ప్రజావేదిక'ను కూలగొట్టటం.
2. పేదల ఆకలి తీర్చటానికి నిర్వహించబడుతున్న 'అన్న క్యాంటీన్లను' నిర్దాక్షిణ్యంగా రద్దు చేయటం.
3. అభివృద్ధికి ఆలవాలమైన రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు నిలయంగా మార్చటం.
4. పెట్టుబడులకు అడ్డుకట్ట వేసి యువత భవితను అంధకారం చేయటం
5. శీఘ్రతర అభివృద్ధికి దోహదం చేసే రాజధానిని విధ్వంసం చేసి మూడుముక్కలాట ఆడటం.
6. రాష్ట్రంలోని అతి పెద్ద నగరంలో భూ కబ్జాలు, ఆస్తులఅక్రమణకు పాల్పడి వందలాది కోట్ల ప్రజా ధనంతో తన కుటుంబం కోసం రాజప్రాసాదాన్ని నిర్మించుకోవటం
7. అవినీతిని, అన్యాయాన్ని ప్రశ్నించినవారిని అడ్డగోలుగా అరెస్టుల చేసి జైళ్లపాలు చేయటం.
8. మున్నెన్నడూ లేనివిధంగా దళితులు, గిరిజనులు, అల్ప సంఖ్యాకులు, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు నిరంతరం కొనసాగుతున్నా.. ఒక్క సంఘటనలోను స్పందించకుండా.. అవి కొనసాగేలా వ్యవహరించటం.
9. కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను పెంచి పోషించటం.
10. ప్రజలు, సహజ వనరులు అన్నీ తనకోసం, తన ఆధీనంలోనే ఉండాలనే మానసికతతో ఫక్తు పెత్తందారీలా వ్యవహరించటం
11. ప్రజలు నిరంతరం పేదరికంలో మగ్గుతూ తన చేతుల మీదుగా విదిల్చే చిల్లరపై ఆధారపడి జీవించాలని అనుకోవడం.. అలా వ్యవహరించడం.
12. రాష్ట్ర వికాసానికి అత్యవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటును పూర్తిగా నిర్లక్ష్యంచేసి.. దైనందిక జీవితాన్ని గుంతలమయంగా చేయటం.
13. ధరలు, పన్నులను ఇష్టారీతిన పెంచి బ్రతుకును మోయలేని భారంగా మార్చటం
14. పేదవాడు చిన్న గూడు కూడా కట్టుకోలేని విధంగా ఇసుక ధరలను పెంచటం.. సొంతానికి దోచుకోవడం.
15. నాణ్యమైన లిక్కర్ బ్రాండ్లను మార్కెట్ నుంచి తరిమివేసి,అస్మదీయులచేత నాసిరకం మందును అధిక రేట్లకు నగదుకు మాత్రమే అమ్ముతూ వేలాది కోట్లు దోచుకుంటూ.. లక్షలాదిమంది ప్రజల జీవితాలతో చెలగాటమాడటం.
16. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని, ఇమ్మడి ముబ్బడిగా అప్పులుచేసి రాష్ట్రాన్ని చట్టాలకు వ్యతిరేకంగా అప్పుల కుప్పగా మార్చటం
17. బడుగు, బలహీన,మైనార్టీ, మహిళా వర్గాల కోసం గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిర్దాక్షిణ్యంగా రద్దు చేయటం.
18. తనపై నమోదైన పలు బలీయమైన కేసుల నుండి రక్షణకోసం రాష్ట్రప్రయోజనాలను తాకట్టు పెట్టం.
19. ప్రతిపక్ష పార్టీల నాయకులను,కార్యకర్తలను హత్య చేయించటం.
20. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వందలాది హామీలపై మాట తప్పి, మడమ తిప్పి తానిచ్చిన మాట పట్ల తనకు ఎటువంటి నిబద్ధత లేదని, తనకు అవకాశం ఇచ్చిన ప్రజల పట్ల ఏమాత్రం గౌరవం లేదని నిరూపించుకోవటం.

తీవ్ర మానసిక లోపానికి గురై మంచి చెడుల మధ్య వ్యత్యాసం తెలియని, విచక్షణా జ్ఞానంలేని, తానేం చేస్తున్నాడో తెలియని ముఖ్యమంత్రి రాష్ట్రానికి, ప్రజల భవితకు తీవ్ర ప్రమాదం.రాజ్యాంగం ప్రకారం అటువంటి మానసిక వైకల్యం కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగటానికి అనర్హుడు.అటువంటి ముఖ్యమంత్రిని మానసిక లోపం కలిగిన పిచ్చోడిగా కోర్టు ద్వారా ప్రకటింపజేసే పరిస్థితి ప్రస్తుతం లేదు కనుక.. ప్రజా కోర్టులో ప్రజలే త్వరలో తీర్పునివ్వాలి!

*సైకోకావాలా? సమర్థుడు కావాలా?*

# 27నుంచి ప్రజాగళం

*రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్‌షోలు*



అమరావతి, చైతన్యరథం: తెదేపా అధినేత చంద్రబాబు త్వరలో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. 'ప్రజాగళం' పేరుతో నిర్వహించే వివిధ సభలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ నెల 27 నుంచి పర్యటన ప్రారంభించనున్నారు. 31 వరకు వరుసగా పర్యటించనున్నారు. రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు సాగేలా ప్రణాళిక రూపొందించినట్లు తెదేపా వర్గాలు తెలిపాయి. 27న పలమనేరు, నగరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 28న రాప్తాడు, శింగనమల, కదిరి... 29న శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలు... 30న మైదుకూరు, ప్రొద్దుటూరు, సూళ్లూరు పేట, శ్రీకాళహస్తి ప్రచారంలో చంద్రబాబు పాల్గొననున్నారు. 31న కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో పర్యటిస్తారు. సోమ, మంగళవారాల్లో ఆయన తన సొంత నియోజకవర్గం కుప్పం వెళ్లనున్నారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సజ్జల

- ప్రభుత్వ సలహాదారు పోస్టు నుండి తొలగించండి
- కేంద్ర ఎన్నికల సంఘానికి కె.అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి, చైతన్యరథం: ప్రభుత్వ పదవిలో ఉండి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డిపై చర్యలు తీసు కోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు ఆది వారం లేఖ రాశారు. ప్రభుత్వ ఖజానా నుండి జీతం తీసు కుంటూ ప్రభుత్వ పదవుల్లో ఉన్న వ్యక్తులెవరూ ఎన్నికల నియ మావళిని ఉల్లంఘించకూడదని, కానీ ప్రభుత్వ సలహాదారుగా నియమితు డైన దగ్గర నుండి సజ్జల ఓ ప్రజా సేవకుడిగా కాకుండా రాజకీయ నాయకుడిగానే వ్యవహరిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. నిత్యం వైసీపీ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటూ ప్రతిపక్ష నేతలపై ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడపై ఎప్పుడూ విషం కక్కుతూనే ఉన్నాడని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఈనెల 18వ తేదీన, అదే విధంగా ఈనెల 22వ తేదీన విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్డీయే నేతలపైన, టీడీపీ నేతలపైన ఓ వైసీపీ నాయకుడి మాదిరి పూర్తిగా రాజకీయపరమైన వ్యాఖ్యలు చేశారని తెలిపారు. అంతేకాక ఎన్నికల్లో పోటీచేస్తున్న వైసీపీ అభ్యర్థులతో వీడియో కాన్ఫరెన్సులు కూడా నిర్వహించాడని, ఇది పూర్తిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు వ్యతిరేకమని తెలిపారు. నిసిగ్గుగా ఎన్నికల నియ మావళిని ఉల్లంఘిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రభుత్వ సలహా దారు పోస్ట్ నుండి తొలగించాలని, చట్టపరంగా సరైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కె.అచ్చెన్నాయుడు కోరారు.

## ఆ అజెండా ఎన్నికల నిబంధనలకు విరుద్ధం

*రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు లేఖ*

అమరావతి, చైతన్యరథం: ఈ నెల 22, 23 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల కమీషన్ నుంచి అనుమతుల కోసం అజెండాను తయారు చేశారని, అయితే అజెండాలోని అనేక అంశాలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్నాయంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాశారు. ఆ అజెండాలో టెట్ ఎగ్జామ్ ఫలితాలు ప్రకటించాలని, 6,100 డీఎస్సీ పోస్టులు భర్తీ చేసేందుకు అనుమతించాలని, డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డి.వి సుబ్రకాష్‌ను జాయింట్ డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా పదోన్నతి కల్పించాలని, డా. ఎస్.కే సలీం బాషాను గుంటూరు జిల్లా, బోయపాలెం డైట్ ప్రిన్సిపాల్‌గా నియమించాల ని, ఇలా దాదాపు 30కి పైగా ఉన్న అంశాలు ఎన్నికల నిబంధన లకు విరుద్ధమైనవిగా ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఒకే రోజు రెండు సార్లు లోకేష్ కాన్వాయ్ తనిఖీ

*మూడురోజుల్లో నాలుగు సార్లు తనిఖీ*

*వైసీపీ నేతల కార్లను ఎందుకు తనిఖీ చేయడం లేదని పోలీసులను ప్రశ్నించిన లోకేష్*



మంగళగిరి, చైతన్యరథం: ఎన్నికల ప్రచారంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అభ్యర్థి నారా లోకేష్ కాన్వాయ్‌ను ఆదివారం నాడు పోలీసు అధికారులు రెండు సార్లు ఆపి తనిఖీ చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన మూడురోజుల్లో లోకేష్ కాన్వాయ్‌ను ఆపి తనిఖీ చేయడం ఇది నాలుగోసారి. తనిఖీల కోసం పోలీసులకు పూర్తిగా సహకరించిన లోకేష్ వైసీపీ నేతల కార్లను ఆపి ఎందుకు తనిఖీ చేయడం లేదని ప్రశ్నించారు. ఒక్క టీడీపీ నేతల కార్లను మాత్రమే ఆపి తనిఖీ చేయమని పై నుండి ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. తనిఖీలు చేసిన పోలీసులు ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఏమీ లేదని నిర్ధారించారు. లోకేష్ ప్రచారం ఎన్నికల నిబంధనలకు అనుగుణంగానే సాగుతుందని పోలీసులు తెలిపారు

# తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో మంగళగిరి పోలీసులు

- పదే పదే తనిఖీల ద్వారా లోకేష్ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటున్న పోలీసులు
- ఇప్పటికీ మంగళగిరిలో ఉన్న జగన్ బొమ్మలు ఎందుకు తొలగించలేదు?
- వైకాపా ముఖ్య నాయకుల కాన్వయ్‌లు ఎందుకు తనిఖీలు చేయడం లేదు?
- మండిపడ్డ తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



మంగళగిరి: ఎన్నికల తనిఖీల పేరుతో మంగళగిరి పోలీసులు నారా లోకేష్ కాన్వాయ్‌పై ప్రత్యేకంగా టార్గెట్ చేసి ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులో "ఒక రోజులో రెండు సార్లు, మూడు రోజుల్లో నాలుగు సార్లు లోకేష్ కాన్వాయ్‌ను ఆపి మంగళగిరి పోలీసులు చెక్ చేశారు. మార్చి 20 న ఉదయం 8 గంటలకు, 23న ఉదయం 8 గంటలకు, ఈరోజు ఉండవల్లి కరకట్ట వద్ద ఉదయం 8.10 కి, సాయంత్రం 5 గంటలకు లోకేష్ కాన్వాయ్ ఆపి తనిఖీలు చేశారు. కోడ్ అమలులో భాగంగా తనిఖీ చేస్తున్నామని చెబుతున్నారు. కేవలం లోకేష్ వాహనాలను మాత్రమే ఆపాలని పోలీసులకు ఏమైనా ఆదేశాలు ఉన్నాయా? వైసిపి నేతల కార్లు ఎందుకు ఆపి చెక్ చేయడం లేదు? లోకేష్ కాన్వాయ్‌ను ఆపిన మాదిరి వైకాపా నాయకుల వాహనాలు ఆపి తనిఖీలు చేసి ఉంటే పోలీసులు ఆధారాలు చూపించాలి. మంగళగిరి పోలీసులు తాడేపల్లి ఆదేశాలతో పనిచేస్తున్నారో, లేక ఎన్నికల సంఘం ఆదేశాలతో పనిచేస్తున్నారో చెప్పాలి. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో లోకేష్ నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమాలు ఆపాలని జగన్‌రెడ్డి ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? తెలుగుదేశం నాయకులు వైకాపా నాయకుల మాదిరి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడరు. కాన్వాయ్‌లో ఉన్న కార్లన్నింటినీ పోలీసులు తనిఖీ చేసినా లోకేష్ ఎంతో సహనంతో పోలీసులకు సహకరించారు.

కాన్వాయ్‌లో కోడ్‌కు విరుద్ధంగా ఏమీ లేదని ఎన్నికల నిబంధనలకు అనుగుణంగానే ప్రచారం సాగుతోందని పోలీసులు నిర్ధారించారు. మంగళగిరి పోలీసులు తాడేపల్లి ఆదేశాల పరంగా నడుచుకోవడం మానుకోవాలి. ఇకపై కావాలని, ఇష్టానుసారం లోకేష్ కాన్వాయ్‌ను ఆపి ఇబ్బందులకు గురిచేస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. లోకేష్ ప్రచారాన్ని అడ్డుకుంటున్న మంగళగిరి పోలీసులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న జగన్ రెడ్డి బొమ్మలు ఎందుకు తొలగించడం లేదు" అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

# ఏపీ నుండి బీజేపీ లోక్‌సభ అభ్యర్థులు వీరే

అమరావతి: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఐదో జాబితాను ఆదివారం రాత్రి భాజపా అధిష్ఠానం విడుదల చేసింది. తెదేపా, జనసేనతో పొత్తులో భాగంగా భాజపాకు 6 లోక్‌సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీ తరపున పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించింది. మొత్తం 111 మంది అభ్యర్థులతో ఐదో జాబితాను విడుదల చేయగా అందులో ఏపీ నుంచి ఆరుగుర్ని ఖరారు చేసింది. ఏపీలో అసెంబ్లీ అభ్యర్థులను సోమవారం ప్రకటించే అవకాశముందని సమాచారం.

ఏపీ లోక్‌సభ అభ్యర్థులు...

| | |
|---|---|
| *అరకు* | *: కొత్తపల్లి గీత* |
| *అనకాపల్లి* | *: సీఎం రమేష్* |
| *రాజమహేంద్రవరం* | *: పురందేశ్వరి* |
| *నర్సాపురం* | *: భూపతిరాజు శ్రీనివాస వర్మ* |
| *తిరుపతి (ఎస్సీ)* | *: వరప్రసాదరావు* |
| *రాజంపేట* | *: ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి* |




# 18 మంది అసెంబ్లీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించిన జనసేన

*పెందుర్తి నుండి పంచకర్ల రమేష్ బాబు*
*తిరుపతి నుండి అరణి శ్రీనివాసులు*
*తాడేపల్లిగూడెం నుండి బొలిశెట్టి శ్రీనివాస్*
*నర్సాపురం నుండి బొమ్మిడి నాయకర్*

అమరావతి: జనసేనపార్టీ 18 నియోజక వర్గాలకు అభ్యర్థులను అధికారికంగా ప్రకటిం చింది. భాజపా, తెదేపాతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షిణ స్థానా లకు అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టింది. కాగా ఇప్పటికే రెండు లోక్‌సభ స్థానాలైన మచిలీపట్నం నుండి బాలశౌరీ, కాకినాడ నుండి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ప్రకటించారు.




**అసెంబ్లీ అభ్యర్థులు...**

| | |
|---|---|
| పిఠాపురం | - పవన్ కల్యాణ్ |
| నెల్లిమర్ల | - లోకం మాధవి |
| అనకాపల్లి | - కొణతాల రామకృష్ణ |
| కాకినాడ రూరల్ | - పంతం నానాజీ |
| రాజానగరం | - బత్తుల బలరామకృష్ణ |
| తెనాలి | - నాదెండ్ల మనోహర్ |
| నిడదవోలు | - కందుల దుర్గేష్ |
| పెందుర్తి | - పంచకర్ల రమేష్‌బాబు |
| యలమంచిలి | - సుందరపువిజయ్‌కుమార్ |
| పి.గన్నవరం | - గిడ్డి సత్యనారాయణ |
| రాజోలు | - దేవ వరప్రసాద్ |
| తాడేపల్లిగూడెం | - బొలిశెట్టి శ్రీనివాస్ |
| భీమవరం | - పులపర్తి ఆంజనేయులు |
| నరసాపురం | - బొమ్మిడి నాయకర్ |
| ఉంగుటూరు | - పత్సమట్ల ధర్మరాజు |
| పోలవరం | - చిర్రి బాలరాజు |
| తిరుపతి | - అరణి శ్రీనివాసులు |
| రైల్వే కోడూరు | - డా.యనమల భాస్కరరావు |

# ప్రజల మనసులను గెలిచేందుకే మంగళగిరిలో పోటీ!

- అవకాశమిస్తే అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చి చూపిస్తా.
- ముఖ్యమంత్రి ఇంటి సమీపంలోనే గంజాయి ముఠాలు
- తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి, చైతన్యరథం: గత ఎన్నికల సమయంలో 21రోజుల ముందు మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా, ఇక్కడి ప్రజల మనసులను గెలవాలనే ఉద్దేశంతోనే ఓడినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి వజ్ర రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...అయిదేళ్లుగా సొంతగా 29సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా. తనను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం పేరు చెబితే మంగళగిరి గుర్తుకు వచ్చేలా పనిచేస్తా.అయిదేళ్లలో ప్రణాళికాబద్ధంగా కృషిచేసి అన్ని సమస్యలను పరిష్కరిస్తా. అవాంతరాలు సృష్టించడం ద్వారా పోలింగ్ ప్రక్రియను జాప్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. మంగళగిరి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఈ ఎన్నికల్లో ఓర్పు, సహనంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

### వందరోజుల్లో గంజాయి ముఠాలకు చెక్!

ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో గంజాయి ముఠాలు పేట్రేగిపోతున్నా స్పందన లేదు. ఒక వ్యక్తి హత్యకు కూడా గురయ్యాడు. తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట వద్ద ఓతల్లి తమ బిడ్డలు గంజాయికి బానిసలయ్యారని తెలిపింది. యువగళం పాదయాత్ర సందర్భంగా చిత్తూరు జిల్లా చంద్రగిరిలో కూడా ఓ తల్లి తమ బిడ్డ గంజాయి బానిసగా మారారని చెప్పింది. గంజాయి కారణంగా ఒక తరం నాశనమవుతుంది. అందుకే అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో గంజాయిని సమూలంగా నిర్మూలించాలని నిర్ణయించాం. చంద్రబాబుగారు సిఎంగా ఉన్నప్పుడు పత్రికల్లో ప్రతిరోజూ పరిశ్రమలు వస్తున్నట్లు వార్తలు వచ్చేవి.జగన్ ప్రభుత్వం వచ్చాక మర్డర్లు,డ్రగ్స్, గంజాయి,ఆత్మహత్యల వార్తలువస్తున్నాయి. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేసి రాష్ట్రాన్ని తిరిగిగాడిలో పెడతాం.

### కరకట్ట కమల్ సినీ హీరోలను మించిపోయారు

మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే నటించడంలో బాలయ్య, పవన్‌లను మించిపోయారు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. ఆరునెలల క్రితం జగన్ మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు, ఇళ్లు కట్టలేదు, అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ప్యాకేజి కుదరగానే మళ్లీ నటన మొదలుపెట్టారు. పదేళ్లుగా మంగళగిరిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. కృష్ణానది పక్కనే ఉన్నా ఇక్కడి ప్రజలకు తాగునీరు లేకపోవడం సిగ్గుచేటు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలు డ్రైనేజీలు లేక మురికికాల్వల్లా తయారవుతున్నాయి. తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత రాబోయే 20సంవత్సరాలకు సరిపడా ప్రణాళికలను సిద్ధంచేసి తాగునీరు, భూగర్భ డ్రైనేజి, పార్కులు, రోడ్లు, శ్మశాన వాటికలను నిర్మిస్తాం. బ్లాక్ డెవలప్ మెంట్ మోడల్‌తో అభివృద్ధి పనులు చేపడతాం. అందరితో చర్చించి మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌పై సముచితమైన నిర్ణయం తీసుకుంటాం.తాడేపల్లి మున్సిపాలిటీలో విపరీతంగా మోపిన పన్నుల భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. 30వేలకు పైగా ఉన్న స్వర్ణకారుల ఉపాధి కల్పించేందుకు ఈ ప్రాంతంలో ప్రత్యేక సెజ్ ఏర్పాటుచేసి గోల్డెన్ హబ్‌గా తీర్చి దిద్దుతాం. అధునాతన డిజైన్లకు అవసరమైన శిక్షణ,మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి చేనేతలను చేయూతనిస్తాం. ఆటోనగర్‌లో పరిశ్రమలు రప్పించి ఉద్యోగావ కాశాలు కల్పిస్తాం.

### డబ్బు కోసమైతే రాజకీయాలు అవసరం లేదు

కేవలం డబ్బు కోసమే అయితే తనకు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదని లోకేష్ చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ లో చదివిన నేను వరల్డ్ బ్యాంకులో ఉద్యోగం చేశా. హెరిటేజ్ ఈడీగా వ్యవహరించిన సమయంలో 600కోట్లు ఉన్న టర్నోవర్‌ను 1500కోట్లకు పెంచాను. అనునిత్యం రాష్ట్రం కోసం తపన పడే చంద్రబాబుని తప్పుడు ఆరోపణలతో 53రోజులు జైలులో పెట్టారు. రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు తేవడమే ఆయన చేసిన తప్పా? ఆ సమయంలో మనకు రాజకీయాలు అవసరమా అని బ్రాహ్మణి అడిగింది. అయితే చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రపంచవ్యాప్తంగా వచ్చిన స్పందన చూశాక ప్రజలు మా వెంటే ఉన్నారని అర్థమైంది. జైలుకెళ్లినా 5కోట్ల మంది ప్రజల బలమే ఆయనకు, మాకు కొండంత ధైర్యాన్నిచ్చింది.

### రాక్షసపాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనం : చిల్లపల్లి శ్రీనివాసరావు

వైసిపి రాక్షస పాలన వల్లే మంగళగిరి ప్రాంతం నాశనమైందని మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. విధ్వంసక పాలన కారణంగా ఒకతరం దెబ్బతింది, బిడ్డల భవిష్యత్తు ఛిద్రమైంది. 2014లో రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రభవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ చంద్రబాబును బలపర్చారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు 34వేల ఎకరాలు త్యాగంచేశారు. రేయింబవళ్లు శ్రమించి వివిధదేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించారు.ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ నట్టేట ముంచారు. 5ఏళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. భావితరాల భవిష్యత్తు కోసమే లోకేష్ ఆరాటపడుతున్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కాకుండా సమస్యలు తెలుసుకోవడానికి వచ్చారు, ఇలాంటి నాయకులను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని శ్రీనివాసరావు అన్నారు.

### సమస్యలపై అపార్ట్ మెంట్ వాసుల విన్నపాలు

వజ్ర అపార్ట్‌మెంట్ వాసులు సమస్యలను చెబు తూ.... రోడ్డుకన్నా తమ అపార్ట్ మెంటు 2 అడుగుల దిగువన ఉండటంవల్ల మురుగునీటి ప్రత్యేకంగా మోటార్లు ఏర్పాటు చేసి సంప్‌కు పంపాల్సి వస్తోంది. దీనివల్ల ప్రతినెలా అపార్ట్‌మెంట్ వాసులపై రూ.15వేల అదనపు భారం పడుతోందన్నారు. సంప్ కారణంగా దోమల బెడద కూడా ఎక్కువగానే ఉందన్నారు. పిల్లలు ఆడుకోవడానికి సరైన ప్లేగ్రౌండ్ లేదు, శ్మశాన వాటిక సమీపంలో లేదు. తాడేపల్లిలో రైతుబజారు లేకపోవడం వల్ల కూరగాయల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. మణిపాల్ హాస్పటల్ వద్ద బస్టాప్ సౌకర్యం కల్పించాలి. వేసవికాలం రావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది, ట్యాంకర్ ఏర్పాటుచేయాలి. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి. మంగళగిరిలో ఐటి కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించాలి. మాజీ సైనికుల సంక్షే మానికి చర్యలు తీసుకోవాలి. గతంలో రూ.వెయ్యి ఉన్న ఇళ్లకు ఇప్పుడు 6,500 ఇంటిపన్ను వస్తోంది, విజయ వాడలో కూడా ఇంత భారీగా పన్నులులేవు. పన్నులు తగ్గించాలని కోరారు. రెండునెలల్లో అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలు పరిష్కరిస్తా, తనను అత్య ధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని లోకేష్ కోరారు.



# రాష్ట్రానికి గ్యాంబ్లింగూ తేవాలని చూశారు!



- ఇందులో భాగంగానే వైసీపీకి రూ.160 కోట్ల బాండ్లు
- ఏపీని దేశంలో నెం.1గా నిలపాలన్నదే మా ఎజెండా
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

మంగళగిరి, చైతన్యరథం: అడ్డగోలు సంపాదనకు అలవాటుపడిన జె-గ్యాంగ్ ఇప్పటికే రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి మయం చేశారని, గ్యాంబ్లింగ్‌ను కూడా చట్టబద్ధం చేయాలని ప్రయత్నించారని యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి వజ్ర రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2020లోనే రాష్ట్రానికి గ్యాంబ్లింగ్ తేవాలని ప్రయత్నించారు, ఇందులో భాగంగానే ఒక లాటరీ అండ్ గేమింగ్ కంపెనీ నుంచి వైసీపీకి రూ.160కోట్ల ఎలక్టొరల్ బాండ్లు అందాయి. ఇలాంటి వారికి అధికారమిస్తే రాష్ట్రం ఏమవుతుందో ప్రజలంతా ఆలోచించాలి.ప్రజలంతా చైతన్యవంతులై మై ఓట్ నాట్ ఫర్ సేల్ అని గట్టిగా చెప్పాలి.

### ఏపీని నెంబర్ వన్‌గా చేస్తాం

ఏపీని నెం.1గా తయారుచేయాలన్నది టీడీపీ ఎజెండా. తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నారు, వారిని రాష్ట్రానికి రప్పించాలంటే నమ్మకం కలిగించాలి. మరోమారు రాష్ట్రంలో వైసిపి రాదనేలా ఆ పార్టీని ఓడిస్తేనే పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలుగుతుంది. జగన్ అధికారంలోకి వచ్చాక జె-ట్యాక్స్ విధానాలతో పిపిఎలు రద్దుచేశారు, కియాకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు, ముఖ్యమంత్రి స్వయంగా దావోస్ వెళితే ఒక్క పరిశ్రమ రాలేదు. జగన్ విధ్వంసక విధానాలవల్ల వెనుక బడిన ఒరిస్సాకు వెళ్లడానికి కూడా పారిశ్రామికవేత్తలు సిద్ధమయ్యారు కానీ, ఏపీకి మాత్రం రావాలంటే భయపడుతున్నారు. పరిశ్రమదారుల్లో దెబ్బతిన్న నమ్మకాన్ని పునరుద్ధరించి మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుంది.

### 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

గతంలో గన్నవరం వద్ద తాము తెచ్చిన హెచ్ సిఎల్ ఐటి కంపెనీ ద్వారా దాదాపు 7వేలమందికి ఉద్యోగాలు లభించాయి. ఐటి పరిశ్రమ అభివృద్ధికి విశాఖపట్నంలో అనువైన వాతావరణం ఉంది. ఆ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు కృషిచేస్తాం. ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ఇందులో భాగంగానే గతంలో అనంతపురానికి ఆటోమొబైల్స్, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్, కర్నూలుకు సోలార్, గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు, విశాఖకు ఐటి తెచ్చాం. చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేస్తే ఆయన చేసిన అభివృద్ధి బయటకు వచ్చింది.

జగన్ జైలుకెళితే ఆయన చేసిన వేలకోట్ల కుంభకోణాలు బయటపడ్డాయి. రెండునెలల్లో అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి, 20లక్షల ఉద్యోగాల కల్పించే అంశాన్ని ఛాలెంజ్‌గా స్వీకరిస్తాం.

### పన్నుల భారంపై పునఃసమీక్ష

2014లో ఆంధ్రులు కోరుకోని విభజన వల్ల కట్టుబట్టలతో బయటకు రావాల్సివచ్చింది, అలాంటి గడ్డు పరిస్థితుల్లోనే చంద్రబాబునాయుడు అహోరాత్రులు శ్రమించి, రాష్ట్రానికి 40వేల పరిశ్రమలు రప్పించి 6లక్షల ఉద్యోగాలు కల్పించారు. జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లింది, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా టిడిపి-జనసేన-బిజెపి పొత్తు పెట్టుకున్నాయి. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలను గౌరవిస్తూ సామాజిక బాధ్యత పెంచేలా విద్యావిధానంలో సమూల మార్పులు తెస్తాం. మాజీ సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారి సంక్షేమానికి కృషిచేస్తాం.జగన్మోహన్‌రెడ్డి అడ్డగోలుగా మోపిన పన్నుల భారంపై పునఃసమీక్ష చేసి రాష్ట్రప్రజలకు ఉపశమనం కలిగిస్తాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజారిటీలతో గెలిపించాలని యువనేత లోకేష్ విజ్ఞప్తిచేశారు.

చైతన్యరథం

# ఆటోనగర్ స్థలాల కబ్జాకోసమే అడ్డగోలు జీఓలు

- అధికారంలోకి వచ్చాక జీఓ నెం.5,6 రద్దుచేస్తాం
- అసలైన లబ్ధిదారులకు ఆటోనగర్ స్థలాలు ఇస్తాం
- ఆటోనగర్, ఆటో కార్మికులు, ఏసీ మెకానిక్‌లతో లోకేష్ భేటీ



అమరావతి, చైతన్యరథం: టీడీపీ అధికారంలోకి రాగానే మోటారు రంగ కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఆటోనగర్ వర్కర్స్ యూనియన్, ఏపీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, ఆటో కార్మికులు, ఆటో యూనియన్ ప్రతినిధులతో ఆదివారం లోకేష్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఆటోనగర్లలో విలువైన స్థలాలను కాజేసేందుకే జగన్ ప్రభుత్వం జీఓ నెం.5,6లను తెచ్చిందన్నారు. లక్షలాదిమంది కార్మికుల జీవితాలతో ముడిపడి ఉన్న ఆ రెండు జీఓలను అధికారంలోకి వచ్చినవెంటనే రద్దుచేస్తామని చెప్పారు. మంగళగిరి ఆటోనగర్‌ను విస్తరించి, నిజమైన లబ్ధిదారులకు స్థలాలు,షాపులు కేటాయిస్తాం. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. దేశంలో బెస్ట్‌గా మంగళగిరి ఆటోనగర్‌గా రూపుదిద్దుతాం.ఆటోనగర్‌లో టీడీపీకి మద్దతు తెలుపుతున్నవారిపై బెదిరింపులకు దిగుతున్న వైకాపా నాయకులను ఉపేక్షించబోం. కార్మికులకు శిక్షణ ఇచ్చి ఆదాయాన్ని పెంచుతాం అని లోకేష్ అన్నారు.ఆటో నగర్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఆటోనగర్‌లో 120 ప్లాట్లను ఏపీఐఐసీ వెనక్కి తీసుకుందని, టీడీపీ ప్రభుత్వంలో అర్హులకు అందజేయాలని కోరారు. టీడీపీకి సహకరించినవారి షాపులను ఖాళీచేయిస్తున్నారని, అద్దెలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇబ్బందుల్లో ఉన్న మోటారురంగ కార్మికులను ఆదుకోవాలని కోరారు.

### ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్

ఆటో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం విధిస్తున్న జరిమానాల వల్ల ఆటో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద లాక్కుంటున్నారు. పెట్రో, డీజిల్ ధరలు పెరగడంతో భారంగా మారింది. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఆర్థిక చేయూతనిస్తాం. అన్ని పట్టణాల్లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక పార్కింగ్ జోన్ ఏర్పాటు చేస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల ఆటో కార్మికులకు ఎలాంటి నష్టం జరగదు.కర్ణాటక, తెలంగాణలో ఆటోలకు డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. పదిశాతం మాత్రమే ప్రభావం చూపుతుంది. ఆటో డ్రైవర్ల ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తాం. ఆటోలపై జరిమానాల భారం తగ్గించడంతో పాటు గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గిస్తాం. ఆటోల ఇన్సూరెన్స్ వ్యయభారం కూడా పెరిగింది. కార్పోరేషన్ ఏర్పాటుద్వారా భారం తగ్గుతుంది. చంద్రన్న బీమా ద్వారా కార్మికులను ఆదుకుంటాం. పార్కింగ్ ప్రదేశాల్లో రుసుము లేకుండా చేస్తాం. అమరావతి రాజధానిగా ఉంటుంది. తద్వారా ఈ ప్రాంత అభివృద్ధి ద్వారా అన్నిరంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని లోకేష్ చెప్పారు. ఆటో కార్మికులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ ఆటో డ్రైవర్లకు రూ.10వేలు ఇస్తూ జరిమానాల రూపంలో 50వేల వరకు గుంజుతున్నారని చెప్పారు. ఇన్సూరెన్స్ వసతి, ఆరోగ్య వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల వేధింపులను నివారించాలని కోరారు.

### ఏసీ వర్కర్స్‌కు శిక్షణ, పనిముట్లు అందిస్తాం

ఏసీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధుల భేటీలో లోకేష్ మాట్లాడుతూ.. ఏసీ వర్కర్స్‌కు మెరుగైన శిక్షణతో పాటు పనిముట్లు అందిస్తాం. చంద్రన్న బీమా సౌకర్యాన్ని కల్పిస్తాం. కార్మిక సంక్షేమ బోర్డు పరిధిలో ఏసీ కార్మికులను కూడా చేరుస్తాం. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తాం. మంగళగిరి నియోజకవర్గంలో పన్నుల భారం తగ్గిస్తాం. పెంచిన కరెంట్‌ఛార్జీలను తగ్గించి పేదలపై భారం లేకుండా చేస్తాం. ఏసీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ లేబర్ డిపార్ట్ మెంట్‌లో ఏపీ వర్కర్స్‌ను కూడా చేర్చాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచి కూడా తమకు సహకారం అందడం లేదన్నారు. అసోసియేషన్‌కు స్థలం ఇవ్వడంతో పాటు బీమా సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





## తనకి తానే సవాల్ విసురుకున్న మంగళగిరి మహానటుడు ఆర్కే

*జగన్‌రెడ్డికి ఈ ఛాలెంజ్ విసరాలని లోకేష్ సూచన*

మంగళగిరి, చైతన్యరథం: మాట తప్పుడు తీవ్రమై.. మడమ తిప్పుడు ఎక్కువై..తనకు తానే సవాల్ విసురుకున్న ఆళ్ల రామకృష్ణారెడ్డికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వినూత్నంగా కౌంటర్ ఇస్తూ ఓ వీడియో విడుదల చేశారు. మంగళగిరి ఎమ్మెల్యేగా ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయానని, 1200 కోట్లు అభివృద్ధికి తెస్తానని 12 కోట్లు కూడా తేలేకపోయానని, ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడిగేందుకు ప్రజల్లోకి వెళ్లాలనే సిగ్గుతో వైసీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నానని ఇటీవలే ప్రకటించిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాటలు..నేడు అభివృద్ధిపై చర్చకు రమ్మంటూ టిడిపికి విసిరిన సవాల్‌ని ఒక వీడియోగా లోకేష్ విడుదల చేశారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిని ఎవరు చేశారో ప్రజలను అడిగి తేల్చుకుందామని సవాల్ విసిరిన ఆర్కే ఇదే సవాల్ తాడేపల్లి ప్యాలెస్ ముందు జగన్ రెడ్డికి విసరాలని లోకేష్ సూచించారు. జగన్ రెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం చేశాడని, జనానికి మొహం కూడా చూపించలేనని ప్రకటించిన ఆర్కే అదే నోటితోనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన టిడిపికి సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇదే సవాల్ నీకు నువ్వు విసురుకోవాలని, ఇంకా ధైర్యం ఉంటే తాడేపల్లి సీఎం కొంపముందుకెళ్లి ఇదే ఛాలెంజ్ చేయాలని లోకేష్ ఘాటుగా స్పందించారు.

# మైనారిటీ సోదరులను గుండెల్లో పెట్టుకుంటా

- వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు
- లోకేష్ సమక్షంలో 115 కుటుంబాలు టీడీపీలో చేరిక

అమరావతి, చైతన్యరథం: టీడీపీ ఐదేళ్ల పాలనలో ఏనాడూ మైనార్టీలపై దాడులు జరగలేదు, వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలుచేశాం, మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మైనార్టీల విషయంలో వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో యువనేత లోకేష్ సమక్షంలో 115కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భారత దేశంలో మొట్ట మొదటిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్న విషయాన్ని ముస్లిం సోదరులంతా గుర్తించాలన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఏనాడూ మైనారిటీలపై దాడులు జరగలేదన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటుచేసి పేద ముస్లింలను ఆదుకుంటామని చెప్పారు. మంగళగిరి 13వ వార్డు ఇస్లాంపేటకు చెందిన 50కుటుంబాలు మాజీ కౌన్సిలర్ వైసిపి నేత షేక్ బీబీ జాన్, వైసిపి సీనియర్ నేత షేక్ మహబూబ్, షేక్ తాజుద్దీన్, షేక్ షబ్బీర్, షేక్ బాబా, షేక్ జానీ బాషా,షేక్ అలీ బాషా నేతృత్వంలో టిడిపిలో చేరాయి. అదేవిధంగా ఖాజా గ్రామానికి చెందిన కుక్కమళ్ళ సాంబయ్య ఆధ్వర్యంలో 20కుటుంబాలు, చినకాకాని గ్రామానికి చెందిన గండికోట శివశంకరరావు ఆధ్వర్యంలో 20కుటుంబాలు,బళ్ళా విజయ్‌బాబు, కుక్కమళ్ళ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుమ్మా హరిబాబు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు పార్టీలో చేరాయి. వారందరికీ లోకేష్ పసుపుకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.















చైతన్యరథం

# నవ మోసాలతో ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి కుట్ర

- దొంగ ఓట్లు చేర్పించడం.. ప్రతిపక్షాల ఓట్లు తొలగించడం మొదటి మోసం
- అవినీతి సొమ్ముతో పోలీసులు, అధికారులు, ఉద్యోగులను కొనడం రెండవ మోసం
- రాష్ట్రంలో కులాలు, మతాలు మధ్య చిచ్చులు పెట్టి అశాంతి సృష్టించడం మూడవ మోసం
- మాదకద్రవ్యాలతో యువతను నాశనం చేయడం నాలుగవ మోసం
- పోలింగ్ బూతుల్లో రౌడీలను పెట్టి ఆక్రమణలు చేయడం ఐదవ మోసం
- మాఫియాల అండ ఉన్నా.. నేకొక్కడినే, నాకెవరూ లేరంటూ ఏడ్వడం ఆరవ మోసం
- 98.5% హామీలు అమలు చేశానని చెప్పడం ఏడవ మోసం
- ప్రభుత్వ అధికారులను బయపెట్టి లోబరుచుకోవడం ఎనిదవ మోసం
- బూటకపు సామాజిక న్యాయంపై ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తొమ్మిదవ మోసం
- ఎన్ని మోసాలు చేసినా జగన్‌రెడ్డికి ఓటమి తప్పదన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



అమరావతి, చైతన్యరథం: ఇప్పటివరకు నవరత్నాలంటూ ప్రజలను మభ్యపెట్టిన జగన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో అక్రమంగా గెలిచేందుకు 'నవ మోసాలు'కు పాల్పడతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఎద్దవా చేశారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఆదివారం నాడు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "వైకాపా సాను భూతిపరుల పేరుతో దొంగ ఓట్లు చేర్పించడం.. ఫామ్ 7 ధరఖాస్తులతో ప్రతిపక్ష కూటమికి చెందిన తెలుగు దేశం, జనసేన, బీజేపీ ఓట్లను తొలగించడం జగన్‌రెడ్డి మొదటి మోసంగా ఎంచుకున్నారు. జగన్‌రెడ్డి ఓట్ల తొలగింపు కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పోరాడి అడ్డుకుంది. అయినా, జగన్‌రెడ్డికి చెందిన బులుగు బ్యాచ్ ఇంకా ఓట్ల తొలగింపు కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అవినీతి సొమ్ము ఎడజల్లి పోలీసులతో పాటు అధికారులను, ఉద్యోగులను కొంటూ రెండవ మోసానికి శ్రీకారం చుట్టాడు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కులాలు, మతాలు మధ్య చిచ్చులు పెట్టి అశాంతి సృష్టించాలని మూడవ మోసానికి తెరలేపారు. సిటిజన్స్ అమెండ్‌మెంట్ యాక్ట్(సీఏఏ) పై దుష్ప్రచారం చేస్తూ ముస్లింలను రెచ్చగొడుతున్నాడు. నాలుగవ మోసంగా మాదకద్రవ్యాలను రాష్ట్ర వ్యాప్తంగా వెదజల్లి యువత ఆలోచనలను నిర్వీర్యం చేసి.. వారిని మత్తులోకి నెట్టి వారితో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నాడు. విశాఖ పట్నంలో దొరికిన డ్రైడ్ ఈస్ట్ విత్ కొకైనే ఇందుకు మంచి ఉదాహరణ. యువత మెదళ్లలో సొంత ఆలోచనలు రానీకుండా.. జగన్‌రెడ్డి అవినీతిని ప్రశ్నించకుండా, ఉద్యోగ అవకాశాలు కోరకుండా ఉంచేందుకు వారిని జీవచ్ఛవాల్లా చేయాలని చూస్తున్నాడు.

### జగన్‌రెడ్డికి తోడుగా సాక్షి, ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్ మాఫియాలు

ఐదవ మోసంగా పోలింగ్ బూతుల్లో రౌడీలను పెట్టి బూత్ ఆక్రమణలు చేసుకుని సామాన్యులను ఓటు వేయడానికి రాకుండాచేసి, జగన్‌రెడ్డి ముఠానే ఈవీఎం ఓట్లు నొక్కేసుకునేందుకు కుట్రలు పన్నారు. జగన్‌రెడ్డికి సాక్షి, ల్యాండ్,శాండ్, వైన్, మైన్, డ్రగ్ మాఫీయాలు ఉన్నా..నేకొక్కడినే, నాకెవరూ లేరంటూ ఏడ్వడం ఆరవ మోసంగా రఫీ పేర్కొన్నారు. జగన్‌కు ఈనాడు, ఆంధ్ర జ్యోతి, టీవీ-5, ఏబీఎన్ లాంటి మీడియాలు లేవని నిరంతరం ఏడుపుగొట్టు మోహంతో ఏడుస్తుంటాడని అన్నారు. 'జగన్ రెడ్డికి సొంత మీడియా సాక్షి కాక టీవీ-9, ఎన్.టీ.వీ లాంటి అనేక కూలీ, నీలీ మీడియాలు ఉన్నాయి. ఇవి కాకుండా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంటాడు. అయినా రాజకీయ సభల్లో మాత్రం ఇవేవీ లేవని మాట్లాడుతుంటాడు.

### 85 శాతం అమలుకాని హామీలు

పాదయాత్రలో ఇచ్చిన 750హామీలు అమలు చేయకుండా.. 98.5% హామీలు అమలు చేశానంటూ ఏడవ మోసానికి ఒడిగట్టుతున్నాడు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలలో కనీసం 60 హామీలను అమలు చేయలేదు. జగన్ రెడ్డి పాదయాత్ర హామీలు 85 శాతం అమలు కాలేదని తెలుగుదేశం పార్టీ పుస్తకం వేస్తే వాటిపై నేటికి సమాధానం లేదు. మేనిఫెస్టో ఒక బైబిల్, ఒక ఖురాన్, ఒక భగవద్గీత అంటూ చెప్పుకునే జగన్ రెడ్డి.. సంపూర్ణ మధ్యనిషేదం, సీపీఎస్ రద్దు, జాబ్ కేలండర్, 45 ఏళ్లకే మహిళలకు పింఛన్, ధరల స్థిరీకరణ నిధి, ఉచిత ఇసుక, చంద్రబాబు కంటే మెరుగైన పీఆర్సీ ఇస్తానన్న అనేక హామీలు అమలు చేయలేదు. ప్రభుత్వ అధికారులను భయపెట్టి లోబరుకోవడం ఎనిదవ మోసంగా సయ్యద్ రఫీ పేర్కొన్నారు. ఇప్పటికే వాలంటీర్లను ప్రలోభపెట్టి అబద్దాలు ప్రచారం చేస్తున్నాడు. రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి డబ్బులు ఇచ్చామంటూ ఫాంప్లేట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నాడు.

### రెడ్లతో నింపేయడమే సామాజిక న్యాయమా?

చివరిగా బూటకపు సామాజిక న్యాయంపై ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ.. తొమ్మిదవ మోసానికి ఒడిగట్టాడని చెప్పారు. ఇలా నవ మోసాలతో రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి గెలవాలని చూస్తున్నారని.. జగన్ రెడ్డి అనే పెద్దమనిషికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొదలు డీజీపీ, డీఐజీ, ఏజీ, ఏఏజీ ఇలా మొత్తం పోలీసు వ్యవస్థనే రెడ్లతో నింపేశారు. చిలకలూరిపేటలో ప్రధానమంత్రి సభను విఫలం చేయాలని ముగ్గురు రెడ్డి కులానికి చెందిన ఐపీఎస్‌లతో జగన్‌రెడ్డి కుట్ర పన్నాడు. 900 వందలకు పైగా నిధులు, అధికారాలు ఉన్న నామినేటెడ్ పదవులు రెడ్లకు ఇచ్చుకుని పనికిరాని వాటిని బీసీలకు ఇచ్చాడన్నారు. రాష్ట్రంలో 4శాతం ఉన్న రెడ్లకు 49సీట్లు రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి 45 నుంచి 50 శాతం ఉన్న బీసీలకు మాత్రం 48సీట్లు ఇచ్చి సామాజిక న్యాయం గురించి మాట్లాదుతుంటాడు.

ఈ తొమ్మిది మోసాలే కాక జగన్‌రెడ్డి చేసిన, చేస్తున్న అనేక మోసాలు చాలా ఉన్నాయి. రాష్ట్రంలో రోడ్లు ఎంత అధ్వానంగాఉన్నాయో తెలుసుకునే జగన్ మోహన్‌రెడ్డి రెండు, మూడు కి.మీ దూరంకు కూడా హెలీకాప్టర్‌లోనే ప్రయాణిస్తున్నాడు. గర్భంతో ఉన్న మహిళలు ప్రయాణం చేస్తే.. అబార్షన్ అయిపోయే దారుణాతి దారుణ పరిస్థితుల ఏపీ రోడ్లపై కనిపిస్తున్నాయి. బస్సులు, లారీలు, ఆటోలు చక్రాలు విరిగి మనుషులు చనిపోతున్నారు. జగన్‌రెడ్డి రోడ్లపై ప్రయాణిస్తుంటే పరదాలు దర్శనమిస్తాయి. ఆయన ఆకాశంలో హెలీకాప్టర్ ప్రయాణిస్తుంటే క్రింద రోడ్లపై ట్రాఫిక్ నిలిపేసే వింత పోకడలు ప్రపంచంలో ఎక్కడా కనిపించవు.

### బస్సు యాత్రలో సిఎంను నిలదీస్తాం

ఈనెల 27వ తారీఖున మనమంతా సిద్ధం అంటూ చేయబోతున్న బస్సు యాత్రలో ఏం చెబుతావు జగన్‌రెడ్డి? సంపూర్ణ మధ్య నిషేదం చేస్తేనే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్‌రెడ్డి ఏమొఖం పెట్టుకుని జనం వద్దకు వచ్చి ఓట్లు అడుగుతాడు? జగన్ రెడ్డి బస్సుయాత్ర చేపడితే.. ఆయన పాద యాత్రలో ఇచ్చిన 750హామీల అమలుపై మడమతిప్పిన ఊర్లలోనే జగన్‌రెడ్డిని నిలదీస్తాం. జగన్‌రెడ్డి అక్రమంగా సంపాదించిన రూ. 8లక్షల కోట్లు వెదజల్లి ఏదో ఒక రకంగా ఎన్నికల్లో గెలవాలనిచూస్తున్నాడు. జగన్‌రెడ్డిలా తెలంగాణలో కేసీఆర్ సైతం గెలవాలని ప్రయత్నించి చతికిలపడ్డాడు. జగన్‌రెడ్డి ప్రజలకు నవమోసాలు చేసినా, తొమ్మిది వందల మోసాలు చేసినా గెలిచే పరిస్థితిలేదు. తెలుగు ప్రజలకు పౌరుషం ఎక్కువ. ఇప్పటికే ఒకసారి మోసపోయామని బాధతో ఉన్నారు.వారు జగన్‌రెడ్డిని ఎప్పుడు ఓడిద్దామా అని ఎదురుచూస్తున్నారని సయ్యద్ రఫీ అన్నారు.

# వైసీపీకి షాక్ మీద షాక్

- బీజేపీలో చేరిన గూడురు ఎమ్మెల్యే వరప్రసాద్
- కాంగ్రెస్‌లో చేరిన చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా




ఢిల్లీ: వైకాపాకు మరో షాక్ తగిలింది. తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ భాజపాలో చేరారు. దిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్,ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ థావడే సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకొన్నారు. ఈ ఎన్నికల్లో వరప్రసాద్‌కు వైకాపా టికెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో మేరిగ మురళీధర్‌కు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో వరప్రసాద్ భాజపాలో చేరారు. 2014 ఎన్నికల్లో తిరుపతి లోక్‌సభస్థానం నుంచి ఆయన విజయం సాధించారు. 2019లో గూడూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.భాజపాలో చేరిన అనంతరం వరప్రసాద్ మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రధాని నరేంద్రమోదీకే సాధ్యమన్నారు. ఆయన సారథ్యంలో పనిచేయడం సంతోషంగా ఉందని చెప్పారు. మరోసారి తిరుపతి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి వరప్రసాద్ పోటీ చేసే అవకాశముంది.

### కాంగ్రెస్‌లో చేరిన చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా ఆదివారం వైకాపాను వీడి కాంగ్రెస్‌లో చేరారు.హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల... కాంగ్రెస్ కండువా కప్పి ఎలీజాను పార్టీలోకి ఆహ్వానించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన ఎలీజాకు టికెట్ దక్కకపోవడంతో గతకొంతకాలంగా పార్టీపై తీవ్రఅసంతృప్తితో ఉన్నారు. చింతలపూడి అభ్యర్థిగా కంభం విజయరాజును ఆపార్టీ అధినేత జగన్ ప్రకటించారు. దీంతో ఇవాళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# తిరుమల కొండను అవినీతికి అడ్డాగా మార్చిన జగన్‌రెడ్డి

దోపిడీ కోసమే ఈవో ధర్మారెడ్డి డిప్యూటేషన్ పొడిగించాలని కేంద్రానికి సీఎం లేఖ

కొండపై అభివృద్ధి పనుల పేరుతో కోట్ల రూపాయిల కమీషన్లు దండుకున్నారు: అనగాని సత్యప్రసాద్



అమరావతి, చైతన్యరథం: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన అవినీతికి పావుగా వాడుకోవడం దుర్మార్గమని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. టీటీడీలో ఈవో ధర్మారెడ్డి లేకపోతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కాళ్లు చేతులు ఆడుతున్నట్టు లేవని, అందుకే....శ్రీవారి కొండను నిలువు దోపిడీ చేయడానికి పూర్తిగా సహకరించిన ధర్మారెడ్డి డిప్యుటేషన్ పెంచాలని జగన్ రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. క్రిమినల్ కేసు ఉన్న ధర్మారెడ్డే కొండపై దిక్కు అని జగన్ రెడ్డి భావించడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిజాయితీ, అపార అనుభవం ఉన్న ఐఏఎస్ లు జగన్ రెడ్డి కనిపించడం లేదా అని అడిగారు. ఇప్పటికే ధర్మారెడ్డికి కేంద్రం రెండేళ్ల డిప్యుటేషన్ పొడిగించిందని, రూల్స్ ప్రకారం మే 14న ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లాలని, కానీ ముఖ్యమంత్రి ఆయన సర్వీసును జూన్ నెలాఖరు వరకూ పొడిగించమని లేఖ రాయడం వెనుక కొండకు గుండు కొట్టడం మినహా మరే కారణం కనిపించడం లేదని విమర్శించారు.

పరమ పవిత్రమైన తిరుమల కొండను ధర్మారెడ్డి అవినీతికి అడ్డాగా మార్చేశాడని ధ్వజమెత్తారు. దర్శన టికెట్లు మొదలు అభివృద్ధి పనుల వరకూ అందిన కాడికి దోచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు పంపుతున్నాడన్నారు. కొండపైన డ్రైనేజ్, లింక్ రోడ్లు, చెక్ డ్యామ్ వంటి అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయినప్పటికీ మరోసారి రూ. 1750 కోట్ల టెండర్లు పిలవడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ కు ముందు ఆగమేఘాలపై టెండర్లు పిలవడం వెనుక ధర్మారెడ్డి పాత్ర లేదా అని అడిగారు. ఈ టెండర్ల ప్రక్రియలో 10శాతం కమీషన్లు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో తెలపాలన్నారు. ఎన్నికల కోడ్‌కు నెలముందు ఆకాశగంగ, జపాలి, తుంబుతీర్థం వెళ్లే దారుల్లో వైసీపీ నేతల అనుచరులకు షాపులు పెట్టుకోడానికి అనుమతి ఇవ్వడం వెనుక ధర్మారెడ్డి హస్తం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి చెందిన అనుచరుల ఏజెన్సీలకు అడ్వాన్స్‌గా బిల్లులు చెల్లించి అధికార దుర్వినియోగాని పాల్పడ్డాదని విమర్శించారు. టీటీడీ అన్న ప్రసాదాలకు సంబంధించి అవసరానికి మించి కొనుగోళ్లు చేయడం కమీషన్లు దండుకోవడానికి కాదా అని అడిగారు. కోడ్ రాకముందే అవినీతి బాగోతాలన్నీ చక్కబెట్టుకున్నారని, కోడ్ వచ్చాక కూడా ధర్మారెడ్డిని అడ్డుపెట్టుకుని కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రోటోకాల్ తుంగలో తొక్కి మరీ వైసీపీ నేతలకే దర్శనాలు చేయించే ధర్మారెడ్డి టీటీడీ ఈవో పదవికి అనర్హుడని పేర్కొన్నారు. కొండపై అపచారాలకు పాల్పడుతున్న ధర్మారెడ్డిని తొలగించాలని డిమాండ్ చేశారు.

# అవి వైసీపీ ప్రభుత్వ హత్యలే

## కడప జిల్లాలో చేనేత కుటుంబం ఆత్మహత్యలపై నందం అబద్ధయ్య



అమరావతి,చైతన్యరథం: వైసీపీ నేతలు నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల కోడ్ వచ్చినా వైసీపీ నేతల ఆగడా లకు అడ్డుకట్ట పడలేదని, వైసీపీ నేతల దురాగతాలకు బడుగు, బలహీన వర్గాలు బలౌతున్నాయని టీడీపీ మంగళగిరి నియో జకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య అన్నారు. కడపజిల్లా ఒంటిమిట్ట మండలం లో కొత్త మాధవరంలో చేనేత సామాజిక వర్గానికి చెందిన పాల సుబ్బారావు, పద్మా వతి, వినయ వైసీపీ అరాచకాలకు బలవ టం బాధాకరమన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం మరోసారి బట్టబయలైదన్నారు. నిరుపేద అయిన పాల సుబ్బారావు మూడె కరాల భూమిని అక్రమంగా రికార్డులు మార్పించి చేజిక్కించుకున్న వైసీపీ ఎమ్మెల్యే, అతని అనుచరులు, నేతలతో పోరాడలేక నిండు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డార ని తెలిపారు. ఇది ముమ్మటికి వైసీపీ ప్రభు త్వం చేసిన హత్యలేనని అన్నారు. సంఘ టన జరిగి 24 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ముఖ్యమంత్రి స్పందించకపోవటం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

### ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పేదల భూములకు రక్షణ లేదు

ఆదివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ "వైసీపీ నేత ల ఆగడాలకు ఎదురొడ్డి పోరాడలేక సామూహిక ఆత్మహత్యకు పాల్పడుతున్నా మని సుబ్బారావు రాసిన సుసైడ్ లెటర్ కు ఏం సమాధానం చెబుతారు? ఒంటిమిట్ట రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 2187/2 లో 3.10 ఎకరాల భూమిని రికార్డులు తారుమారు చేయడం వెనుక వైసీపీ ఎమ్మె ల్యే అనుచరుల ప్రమేయం ఉన్న విషయం వాస్తవం.వైసీపీ నేతల ప్రమేయంతో మార్చి న రికార్డులను తిరిగి పునరుద్ధరించమని కాళ్లరిగేలా తిరిగినా గానీ కనికరించకుండా వేధింపులకు గురిచేశారు. కర్నూలు జిల్లా నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరవక ముందే మరో బీసీ కుటుంబం వైసీపీ నేతల ఆగడాలకు బలైంది. దీనికి జగ న్మోహన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే పేదల భూములకు రక్షణ లేకుండా పోయింది. బడుగు, బలహీన వర్గాల మాన, ప్రాణా లకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. రెవెన్యూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం పేరుతో ప్రజల స్థిరాస్తులను లాగే సుకుంటున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. హిం సే అజెండాగా వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డిని ఓటుతో రాజకీయ సమాధి కట్టడానికి బడుగు, బలహీన వర్గాలు సిద్ధంగా ఉన్నాయి. పాల సుబ్బారావు కుటుంబ ఆత్మహత్యకు కారణమైనవారిని ఎట్టి పరిస్థితుల్లోను వదలిపెట్టం. నింది తులకు శిక్ష పడే వరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుంది" అని అబద్ధయ్య చెప్పారు.

### బీసీలంటే జగన్‌కు చిన్నచూపు



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత జిల్లాలో చేనేత కుటుం బం బలవన్మరణం బాధాకరం.భూహక్కు చట్టం ద్వారా కూడా హత్యలు చేయడం జగన్‌రెడ్డికే చెల్లింది. బీసీలంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు. బడుగులు అభివృద్ధి చెందడం ఆయనకు ఇష్టం ఉండదు. కుటుంబసభ్యులకు తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుంది. అధికారంలోకి రాగానే భూ హక్కు చట్టాన్ని సవరిస్తాం.

- తెన్నేటి కృష్ణ ప్రసాద్, టీడీపీ బాపట్ల ఎంపీ అభ్యర్థి

### జగన్‌రెడ్డికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారు



ఏపీలో రాక్షస పాలన జరుగుతోంది. కడప జిల్లాలో చేనేత కుటుంబం ఆత్మహత్య జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం. కష్టపడి సంపాదించుకున్న 3 ఎకరాలను భూహక్కు చట్టం ద్వారా కొట్టేశారు. రాష్ట్రంలో బీసీ కులాలకు చెందిన వారి ఆస్తులను దోచుకోడానికి జగన్‌రెడ్డి పక్కాప్లాన్ వేశాడు. ప్రజలంతా జగన్‌రెడ్డి దమనకాండను గమనిస్తున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన సమయంలోనూ వైసీపీ దుర్మార్గుల ఆగడాలకు హద్దు లేదు. చేనేతలు ఎవరి జోలికీ వెళ్లరు. గతంలోనూ నందం వెంకట సుబ్బయ్యను దారుణంగా నరికి చంపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బీసీలు తగిన బుద్ధి చెప్తారు.

- గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### చేనేతలను టార్గెట్ చేసిన జగన్‌రెడ్డి



జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను ముఖ్యంగా చేనేత వర్గాల ను టార్గెట్ చేశాడు. నందం వెంకట సుబ్బ య్యను నరికి చంపారు. అమర్నాథ్ గౌడ్ ను పెట్రోల్ పోసి చంపారు. పాల సుబ్బారావు తన పొలాన్ని అమ్ముకోనీయకుండా జగన్ రెడ్డి అండతో వైసీపీ గూండాలు కబ్జా చేశారు. తమకు న్యాయం జరగదని భావించిన ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.

- దామర్ల రాజు,
పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మంగళగిరి

### అధికారంలోకి వచ్చాక నిందితులను శిక్షిస్తాం



చేనేత కుటుంబం బలవన్మరణం బాధా కరం. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీ కుటుంబాలపై జగన్‌రెడ్డి దమనకాండ కొనసాగిస్తున్నాడు. అధికారాన్ని అడ్డుపెట్టు కుని భూ రికార్డులు తారుమారు చేసి భూమి ఆక్రమించేశారు. బీసీలపై చేస్తున్న దాడులు, వేధింపును తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఘటనపై న్యాయ విచారణ జరిపి నిందితులను శిక్షిస్తాం. బడుగు, బలహీన వర్గాలు టీడీపీ, బీజేపీ,వైసీపీ కూటమికి మద్దతు తెలిపి గెలిపించాలి.

- కారంపూడి అంకమ్మరావు,
నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మంగళగిరి

# ఎన్నికల తర్వాత అమరావతికి పూర్వవైభవం

- రాజధానికి పురుడుపోసిన చంద్రబాబే.. మళ్లీ సీఎంగా నిర్మాణాలు ప్రారంభిస్తారు
- కలల రాజధానిని జగన్‌రెడ్డి నాశనం చేశాడన్న పాలడుగు వినీల



అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని ప్రశ్నార్థకం చేశాడని, మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేశారని, రాజ ధానిపై పగబట్టి ఆనవాళ్లు చెరిపేశారని టీడీపీ మహిళా నాయకురాలు పాలడుగు వినీల ధ్వజమెత్తారు.

ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా అమరావతిలో దొంగతనాలు జరుగుతు న్నాయని, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ కనుసన్నల్లో మట్టి, కంకర తవ్వేస్తున్నారని చెప్పారు. అమరావతిలో అరాచకాలను చూస్తే జగన్ పాలన ఎలా ఉందో తెలుసు కోవచ్చన్నారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ చంద్రబాబు చేతుల మీదగానే అమ రావతి పురుడు పోసుకుందని, ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో 29 వేల మంది రైతులు 34,600 ఎకరాలను రూపాయి తీసుకోకుండా రాజధాని నిర్మాణానికి ఇచ్చారని గుర్తు చేశారు. రాజధాని అంటే రాష్ట్ర ప్రగతికి చిహ్నంగా నిలవాలని , రాష్ట్ర అభివృద్ధిలో గ్రోత్ ఇంజన్‌గా ఉం డాలనే ఉద్దేశంతో సింగపూర్ కన్సార్టియం సంస్థతో ఒప్పందం చేసుకుని 1600 ఎకరాలు వారికి అప్పగించి అంతర్జాతీయ స్థాయి టాప్ 50లోని కంపెనీలు రాజధాని లో ఏర్పాటు అయ్యేలా చంద్రబాబు ఒప్పం దం చేసుకున్నారని చెప్పారు.

కొన్ని లక్షలమందికి ఉపాధి దొరికి దానిలో వచ్చే ఆదాయం రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడాలని చంద్రబాబు ఆలోచిం చారని, 130సంస్థలకు సంబంధించి రూ. 44 వేల కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుని 2 లక్షలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించేలా ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రీన్ ఫీల్డ్ సిటీగా అమరావతిని నిర్మించాలని నిర్ణయించారని, దాదాపు రూ. 10 వేల కోట్ల నిర్మాణ పనులు జరిగాయని చెప్పారు.

అమరావతిలో 2 లక్షల కోట్ల రూపాయిల విలువచేసే 10 వేల ఎకరాల భూమిని భవిష్యత్‌లో రాష్ట్ర అభివృద్ధిలో ఉపయోగించుకునేలాగా చంద్రబాబు సిద్ధం చేశారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చా ఏపీ ప్రజల ఆశలను అడియాశలు చేశాడని, అమరావతిని ధ్వంసం చేశాడని, మూడు రాజధానులు తెరపైకి తెచ్చి 30 లూటీలు, 60 కబ్జాలు చేశారని ధ్వజమెత్తారు. అయితే త్వరలో జరగనున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పనున్నారని అన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం హోదాలో అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తారని, గతంలో ఏ ఆశలతో, ఆకాంక్షలతో రైతులు తమ భూములను రాజధానికి ఇచ్చారో అవన్నీ నేరవేరుతాయని పాలడుగు వినీల ధీమా వ్యక్తం చేశారు.

# ఆ వాలంటీర్‌పై చర్యలు తీసుకోండి

## అనంతపురం జిల్లా ఎన్నికల అధికారిని కోరిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్

అమరావతి, చైతన్యరథం: అనంతపురం జిల్లా యాడికి మండలం కూర్మగిపేటకి చెందిన వాలంటీర్ రామాంజినేయులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ అనంతపురం జిల్లా ఎన్నికల అధికారికి లేఖ రాశారు. వాలంటీర్ రామాంజినేయులు వైసీపీ నేత హర్షవర్ధన్‌రెడ్డితోకలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ట్లు ఈనాడు పత్రికలో ఆధారాలతో సహా వార్త వచ్చిందని, ఈ నేపథ్యంలో ఆ వాలంటీర్‌పై చర్యలు తీసుకోవాలని షరీఫ్ కోరారు.

# పిఠాపురంలో పవన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- టీడీపీ ఇంఛార్జ్ వర్మ



అమరావతి,చైతన్యరథం: పిఠాపురం నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యా ణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుం టామని తెదేపా ఇన్‌ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ చెప్పారు. ఆదివారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్మ, కాకినాడ, అమలాపురం,రాజమహేంద్రవరం పార్ల మెంట్ తెదేపా బాధ్యులు సుజయకృష్ణ రంగారావు...పవన్‌తో సమావేశమయ్యా రు. పిఠాపురం నియోజకవర్గంలో రాజ కీయ పరిస్థితులను ఇద్దరు నేతలు పవన్ కు వివరించారు. పవన్‌ను భారీ ఆధి క్యంతో గెలిపించుకొంటామని నేతలిద్ద రూ స్పష్టం చేశారు. త్వరలో పిఠాపురం నుంచి ప్రచారం ప్రారంభించనున్నట్లు జనసేన అధినేత తెలిపారు. మూడు పార్టీలు సమన్వయంతో కలిసి పని చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

చైతన్యరథం

# మౌనమేల విజయసాయిరెడ్డి?

- బ్రెజిల్ నుంచి డ్రగ్స్ దిగుమతిపై ముందే కోడై కూసిన విజయసాయిరెడ్డి
- బ్రెజిల్ అధ్యక్షునికి శుభాకాంక్షల సందేశం ఎందుకు పంపినట్లు?
- అమెరికా, రష్యా ఇతర దేశాధినేతలకు అలాగే పంపారా?
- డ్రగ్స్ దిగుమతితో వైసీపీ లింక్‌లపై ఆగ్రహం వ్యక్తమౌతున్నా.. మౌనం ఎందుకు?

విశాఖపట్నం నౌకాశ్రయంలో భారీస్థాయిలో మాదకద్రవ్యాల(డ్రగ్స్) పట్టుబడటం రాష్ట్రంలో కలకలం రేపింది. ఇప్పటికే గంజాయి, ఇతర హానికారక మత్తు పదార్థాలు రాష్ట్రంలో విచ్చలవిడిగా లభిస్తుండటం, వాటికి యువతీ యువకులు బానిసలవటం తల్లి దండ్రులు, ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. బ్రెజిల్ దేశంనుంచి 25వేల కిలోల డ్రైడ్ ఈస్ట్ (పసుపు రంగు పదార్థపు పొడి)తో కలిసి దాదాపు 2,500 కిలోలకు పైగా కొకైన్ మరియు ఇతర డ్రగ్స్ విశాఖ తీరం చేరటం రాష్ట్రాన్ని అట్టుడికిస్తోంది.

**డ్రగ్స్ దిగుమతి- వైసీపీ లింకులు**

అంతర్జాతీయ నిఘా సంస్థ ఇంటర్ పోల్ అందించిన సమాచారం మేరకు సీబీఐ రంగంలోకి దిగి బ్రెజిల్ నుంచి విశాఖకు చేరిన డ్రగ్స్ కంటైనర్‌ను పట్టుకొని సంబంధిత వ్యక్తుల ఆరా తీయగా, సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ అనే కంపెనీ డ్రైడ్ ఈస్ట్‌ను దిగుమతి చేసుకున్నట్లు వెల్లడైంది. కంపెనీ యజమానులకు పలుస్థాయిల్లో అధికార వైసీపీ నేతలకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు సమాచారం బయటకు వచ్చింది. దీంతో కలవరపడిన జగన్ బృందం.. సీబీఐ అధికారులు డ్రగ్స్‌తో కూడిన కంటైనర్‌ను పూర్తిగా పరిశీలించకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ మేరకు సీబీఐ స్వయంగా తమ నివేదికలో వెల్లడించడంతో డ్రగ్స్ దిగుమతితో వైసీపీ నాయకుల సన్నిహిత సంబంధం మరింత దృఢపడింది.

**గుట్టువిప్పిన విజయసాయిరెడ్డి**

బ్రెజిల్‌నుంచి తాజాగా దిగుమతి అయిన మత్తు పదార్థాలకు సుదీర్ఘమైన పూర్వ చరిత్ర ఉన్నట్లు వైసీపీ ముఖ్యనేత వి విజయసాయిరెడ్డి ఉప్పందించారు. దొంగలు తమ జాడను తెలుసుకునే ఆధారాలు తామే విడుస్తారని ఒక నానుడి. ఇది బ్రెజిల్‌నుంచి వచ్చిన డ్రగ్స్ దిగుమతిలో తాజాగా రుజువైంది.

విజయసాయిరెడ్డి కేవలం ఒక ప్రాంతీయ పార్టీ వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్‌రెడ్డి దోచుకున్న వేలాది కోట్ల నిధుల అకౌంట్స్‌ను మేనేజ్ చేసిన ఛార్టెడ్ అకౌంటెంట్ ఆయన. అయితే.. ఈ ప్రక్రియలో వృత్తిధర్మాన్ని ఉల్లంఘించాడని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు చేయటంతో విజయసాయిరెడ్డిపై కేసు కూడా నమోదైంది.

అటువంటి ఘన చరిత్ర కలిగి జగన్‌రెడ్డిపై సీబీఐ నమోదు చేసిన అక్రమాస్తుల కేసులో ఏ-2గా ప్రసిద్ధికెక్కిన విజయసాయిరెడ్డి ఏ పార్లమెంట్ సభ్యుడు చేయని సాహస కార్యం చేశాడు. అదేమంటే దాదాపు రెండేళ్ల క్రితం బ్రెజిల్ అధ్యక్షుడిగా ఎన్నికైన లూలా



డిసిల్వాకు అభినందన సందేశం పంపారు. కొత్తగా ఎన్నికైన దేశాధ్యక్షులకు, ప్రధానులకు మన ప్రధాని అభినందనలు తెలియజేస్తారు. కానీ డిసిల్వా విషయంలో ఆ బాధ్యతను విజయసాయిరెడ్డి తీసుకున్నారు.

**అప్పుడే అనుమానించిన లోకేష్**

విజయసాయిరెడ్డి డిసిల్వాకు శుభాకాంక్షలు తెలిపినప్పుడే తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. దీని వెనుక ఏదో మతలబు ఉందని ఆనాడే చెప్పారు. బ్రెజిల్‌తో మీకు ఎటువంటి లావాదేవీలున్నాయి.. ఎందుకు అభినందనల సందేశం పంపినట్లు అని ఆయన విజయసాయిరెడ్డిని నిలదీశారు. లోకేష్ ప్రశ్నకు విశాఖలో బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్ కంటైనర్ స్పష్టంగా సమాధానం చెప్పింది. వైసీపీ నాయకులకు అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విశాఖసాక్షిగా బ్రెజిల్ కేంద్రంగా వెల్లడైంది.

**విజయసాయి మౌనం అంగీకారమే కదా!**

విశాఖలో భారీస్థాయిలో డ్రగ్స్ పట్టివేత తీవ్ర కలకలం సృష్టించినా.. బ్రెజిల్ అధ్యక్షునికి విజయసాయి శుభాకాంక్షల సందేశం డ్రగ్స్ మాఫియాకు వైసీపీతో లింకులను వెల్లడించినా..పలువురు ఆయనను ఈ విషయంలో ప్రశ్నించినా ఇంతవరకు ఆయన ఎటువంటి వివరణ ఇవ్వలేదు.. స్పందించనూ లేదు.

ప్రతి విషయంపై అవసరమున్నా,లేకపోయినా సోషల్ మీడియాలో తనమేధా శక్తిని తరచుగా ప్రదర్శించే విజయసాయిరెడ్డి రాష్ట్రాన్ని కుదిపేస్తున్న డ్రగ్స్ దిగుమతి, బ్రెజిల్-వైసీపీ లింకులపై మౌనం వహించటం ప్రజల్లో ఉన్న అనుమానాలను మరింత బలపరచింది.

ఒక సాధారణ రాజ్యసభ సభ్యునిగా ఆయన బ్రెజిల్ అధ్యక్షునికి ఏ హోదాలో, ఏ కారణాల వల్ల సందేశం పంపింది తీవ్ర వివాదం నేపథ్యంలో కూడా వెల్లడించక పోవటం భారీ చర్చకు దారితీసింది. ఆయన రాజ్యసభ సభ్యుడు అయినప్పటినుంచి అమెరికాతో పాటు పలు దేశాలకు కొత్త అధ్యక్షులు, ప్రధానమంత్రులు ఎంపికైనా ఎవరికీ పంపని సందేశం కేవలం బ్రెజిల్ అధ్యక్షునికి మాత్రమే పంపటంలో ఏదో బలమైన కారణం ఉంటుందని ప్రజలు, పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఇన్ని రోజులుగా విజయసాయిరెడ్డి బ్రెజిల్‌నుంచి డ్రగ్స్ దిగుమతి విషయంలో..తన పాత్రపై ఎన్నో సందేహాలు వెల్లడైనా స్పందించకుండా మౌనం వహించటం రాజకీయ వర్గాల్లోను, మీడియాలోను, ప్రజల్లోను మత్తు పదార్థాల సామ్రాజ్య విస్తరణలో వైసీపీ నేతల పాత్రల పట్ల వెల్లడౌతున్న అనుమానాలను, అభిప్రాయాలను అంగీకరించినట్లేకదా అనిపలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## జగన్‌రెడ్డి భూ దాహానికి బలైన చేనేత కుటుంబం

**- పంచుమర్తి అనురాధ**



అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డి భూ దాహానికి చేనేత కుటుంబం బలైపోయిందని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ బలవన్మరణం బాధాకరమన్నారు. వైసీపీ నేతలు వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని పేట్రేగిపోతున్నారన్నారు. కొందరు అధికారుల అండతో భూముల రికార్డులు తారుమారు చేస్తున్నారని, వైసీపీ రౌడీ మూక వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేకపోయిందని చెప్పారు. సూసైడ్ లెటర్ కూడా రాశారని, సొంత భూమిని కోల్పోయాం.. ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని, ఇవి ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఆ కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని అనురాధ అన్నారు. ఈమేరకు ఆదివారం ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

## సాక్షి దినపత్రికకు పరువు నష్టం దావా నోటీసులు పంపిన పురందేశ్వరి

అమరావతి, చైతన్యరథం: భాజపా ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వ రి సాక్షి పత్రికకు పరువు నష్టం దావా నోటీసులు పంపించారు. అధార రహిత వార్తలు ప్రచురించారని రూ.20కోట్లకు పరువు నష్టం దావా వేయనున్నట్లు నోటీ సులో పేర్కొన్నారు. సంధ్య ఎక్స్‌పోర్ట్స్‌లో తాము భాగస్వాములన్న వార్తపై పురం దేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేర కు ఆమెతరపు న్యాయవాది సతీష్, సాక్షి యాజమాన్యానికి నోటీసులు పంపారు.



## టీడీపీ నేత కంచేటి సాయి అక్రమ అరెస్ట్

**ఖండించిన భాష్యం ప్రవీణ్**

పల్నాడు జిల్లా: ఏపీలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార వైసీపీ పలు అక్రమాలకు పాల్పడుతోంది. వైసీపీ అభ్యర్థులకు ధీటుగా ఉన్నా తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ అరెస్టులు చేయిస్తూ కుట్ర పన్నుతోంది. ఇందులో భాగంగానే వైసీపీ అవినీతిని ప్రశ్నిస్తున్న టీడీపీ నేత కంచేటి సాయిను ఏపీ పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేయించింది. ముంబాయి ఎయిర్ పోర్ట్‌లో కంచేటి సాయిని ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై ఇటీవల 307 సెక్షన్ల కింద అమరావతి పోలీసులు కేసు నమోదు చేశారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ప్రోద్బలంతో సాయిపై అక్రమ కేసు బనాయించారు. గతంలోనూ సాయిపై పీడీ యాక్ట్ పెట్టించి ఎమ్మెల్యే శంకర్‌రావు సాయిని అక్రమంగా జైలుకు పంపించారు. ఏపీ హైకోర్టు జోక్యంతో పీడీ యాక్ట్‌ను తొలగించారు. తాజాగా ఎన్నికల నేపథ్యంలో మరోసారి సాయిని ఎమ్మెల్యే శంకర్రావు టార్గెట్ చేశారు. కంచేటి సాయి అక్రమ అరెస్ట్‌ను పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఖండించారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే శంకర్రావు టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని భాష్యం ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయికి ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు నుండి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ సాయి ఇంటిపైకి



ఎమ్మెల్యే తనయుడు నంబూరి కళ్యాణ్ రౌడీలను వెంటపెట్టుకొని వెళ్లి సాయి ఇంటిపై దాడి చేశాడని ప్రవీణ్ చెప్పారు.

## పీవోకే భారత్‌లో విలీనమవుతుంది: రాజ్‌నాథ్‌సింగ్

ఢిల్లీ: భారత్‌లో విలీనం కావాలని పాక్ అక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. కశ్మీర్‌పై పాక్ ప్రధాని ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా స్పందించారు. "కశ్మీర్‌ను వాళ్లు ఎప్పుడైనా స్వాధీనం చేసుకోగలరా? పాక్ అక్రమిత కశ్మీర్ గురించి వాళ్లు ఆందోళన చెందాలి. అక్కడ దాడి చేసి ఆక్రమించుకునే అవసరం మనకు ఉండదని ఏడాదిన్నర క్రితమే చెప్పాను. ఎందుకంటే అక్కడ పరిస్థితులు మారుతున్నాయి. భారత్‌లో విలీనం కావాలని పీవోకే ప్రజలే స్వయంగా డిమాండు చేస్తున్నారు' అని



రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పీవోకేకు సంబంధించి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ... 'ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. చెప్పకూడదు. ఏ దేశంపైనా మనం దాడి చేయం. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయడం/ ఇతర దేశాల నుంచి అంగుళం భూమి కూడా ఆక్రమించుకునే లక్షణం భారత్‌కు లేదు. కానీ, ఎవరైనా మనపై దాడి చేస్తే వాళ్లని వదిలే ప్రసక్తే లేదు. పీవోకే విషయానికొస్తే... గతంలో, ఇప్పుడూ అది మనదే. భారత్‌లో విలీనమవుతుందనే విశ్వాసం ఉంది' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. హోలీ సందర్భంగా లద్దాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్లు, ఇతర సీనియర్ సిబ్బందితో మాట్లాడారు. "ఢిల్లీ మన దేశ రాజధాని. ముంబయి మన ఆర్థిక రాజధాని. వీటి మాదిరిగానే లద్దాఖ్ మన శౌర్యానికి రాజధాని" అని పేర్కొన్నారు. హోలీ పండుగ కోసం ఇక్కడికి రావడం తన జీవితంలోని అత్యంత సంతోషకరమైన క్షణాల్లో ఒకటని ఆనందం వ్యక్తం చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఏది సముచితం!?

'ప్రేమ పూర్వకంగా పంచబడే సంక్షేమం.. ఒడంబడిక ద్వారా పంచబడే సంక్షేమంకంటే విలువైనది!' -పోలండు ప్రజాస్వామిక హక్కుల ఉద్యమ నాయకుడు... అవసరాలు అంతే ముఖ్యమంటూ సంక్షేమ అర్థశాస్త్రం వైపు అడుగులేసిన అమర్త్య సేన్ ప్రతిపాదిత సూత్రమిది. ఈ కోణంలో చూస్తే ఏ రాజకీయ పార్టీకి అయినా -'ప్రజా సంక్షేమం' పరిధిని విస్మరించలేని పరిస్థితి. సంక్షేమ అభివృద్ధి దేశ్యాలుగా ప్రజాక్షేత్రంలో రాజకీయ పార్టీల మనుగడ... ప్రజా సంక్షేమమే రాజకీయ పరమావధి అయితే -రాష్ట్ర నిర్మాణాత్మక అభివృద్ధి మాటేంటి? ఆ పార్శ్వాన్ని విస్మరించిన పార్టీలను ప్రజలు క్షమిస్తారా? ... ఎన్నికలు ఎదుర్కొంటున్న ఆంధ్ర రాష్ట్రంలో తలెత్తుతున్న ప్రశ్న 'ప్రజా సంక్షేమమే పరమావధి' అన్న నినాదమంత్రంతో అడుగులేస్తున్న అధికారపక్షం ఒకవైపు. 'సంక్షేమం-అభివృద్ధి' సమ్మిళిత నినాదంతో ఎదురులు తీస్తున్న విపక్ష కూటమి బలం మరోవైపు. సందిగ్ధ స్థితిలో ప్రజలు ప్రకటించే విజ్ఞత -నవ్యాంధ్ర రాజకీయానికి కొత్త మలుపు, మేల్కొలుపు అవుతుందనడంలో సందేహం లేదు.

[illegible]

## మాటకు మాట



**20 సీట్ల కోసం పవన్ కల్యాణ్‌కు నేనెందుకు సపోర్ట్ చేయాలి: ముద్రగడ**



[illegible]



## గ'మ్మత్తు'...

# బుకాయింపులు!!

విశాఖ పోర్టులో పట్టుబడిన 2.5 వేల కిలోల భారీ డ్రగ్స్ దిగుమతిపై సమాధానం చెప్పి దోషులను కఠినంగా శిక్షించాల్సిన జగన్ ప్రభుత్వమే.. ప్రపంచంతోపాటు తానూ ఆశ్చర్యపోయినట్టు ప్రవర్తించడం -ఈ ఏటి మేటి ఉత్తమ జోక్‌గా భావించక తప్పదు. ప్రభుత్వం నుంచో, ప్రభుత్వంలోని కీలక పాత్రధారుల అండదండలో లేకుండా ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ రవాణా సాధ్యమా? అని సామాన్యుడు సైతం వ్యాఖ్యానిస్తుండటాన్ని విస్మరించకూడదు. ఇంత భారీ పరిమాణంలో డ్రగ్స్ లభ్యం కావడం ఇదే తొలిసారి కావడంతో పోర్టు వర్గాలూ విస్తుపోతున్నాయి. డ్రగ్స్ వ్యవహారంపై వైసీపీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకాలు చూస్తుంటే.. దండాకు అండాదండా ఉండే ఉంటుందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

విశాఖ పోర్టులో ... మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులను ... [illegible]

-సీరుకొండ ప్రసాద్

మాదక ద్రవ్యాలకు బానిసలైన యువత బానిసలుగా మారుతున్నారు. విద్యాలయాలు అందుబాటులోకి వస్తున్న మాదకద్రవ్యాలు వ్యసన పరుల సంఖ్యను పెంచి వ్యాపారాన్ని విస్తరించుకొంటున్నారు కొందరు. అంతేకాదు తమ పాలనా వైఫల్యాలు, అసమర్థతను, అవినీతిని గుర్తించకుండా, ప్రశ్నించకుండా యువతని మత్తులో ముంచే కార్యక్రమం అమలవుతుంది. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నిషేధిత మాదక ద్రవ్యాల రవాణా జరగడంపై అసలు దోషులెవరన్నది ప్రభుత్వం నిగ్గు తేల్చాల్సి వుంది. కాకపోతే -డ్రగ్స్ బేగాన్ ఎవరో సమాధానం చెప్పాల్సిన స్థానంలో వున్నవారు ఎదురుదాడి చెయ్యడం సిగ్గుచేటు.

# చేనేత కుటుంబ ఆత్మహత్య... జగన్ ప్రభుత్వ హత్యే



## పాలా సుబ్బారావు లేఖలో రాసిన మరణ వాఙ్మూలం...

*గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి, మేము చేనేత కార్మికులం. మా నాన్న పేరుతో ఒంటిమిట్ట గ్రామ పొలంలో s.no 2187/2 నాన్న పేరుతో ఎ 3.10 ఎకరాలు పొలం ఉంది. ఖాతా 302712 PM కిసాన్ డబ్బులు కూడా పడుతున్నాయి. మేము ఇటీవల పొలం అమ్ముకోవాలని వెళితే కట్టా శ్రావణి పేరుతో రికార్డులు ఉన్నాయి అని చెప్పారు. మా పేరుతో ఉండే రికార్డు వాళ్ళ పేరుతో ఎలా మారాయి? ఏ సంవత్సరంలో మార్చారు? వీళ్ళ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రార్థన. మేము ఆ పొలం మీద పిల్లల కోసం పెట్టుకొని ఉన్నాము. మా నాన్నకి కరోనా వచ్చి 4 లక్షలు ఖర్చు పెట్టాము. తమ్ముడు పెళ్ళికి 3 లక్షలు ఖర్చు పెట్టాము. మేము ఏమి చేయాలో తెలియక చనిపోతున్నాము. మా ఇంట్లో వారికి కాని, మాకు అప్పు ఇచ్చిన వారికి ఏమి సంబంధం లేదు. MRO లంచం తీసుకొని మాలాంటి వాళ్ళని నాశనం చేయొద్దు.*



## చేనేత కార్మికుడి ఉసురు తీసుకున్న జగన్

**మదనపల్లి:** ఎదురుతిరిగిన వారిపై దాడులు, హత్యలు చేయించడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఈ అరాచక పాలనను అంతమొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా అన్నారు. చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబానిది ప్రభుత్వ హత్యేనంటూ కూటమి షాజహాన్ ఆరోపించారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన సుబ్బారావు కుటుంబానికి రెవెన్యూ అధికారులు సహకరించక పోవడంతో పోరాడే శక్తి లేక, న్యాయం జరుగుతుందనే ఆశ కనుచూపు మేరలో కని పించక కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నారు. సుబ్బారావు రైలు కింద పడి ప్రాణాలు తీసుకోగా, అతడి భార్య పద్మావతి, కుమార్తె వినయ ఇంట్లోనే ఆత్మ హత్య చేసుకున్నారు. వారి మరణంతో సుబ్బారావు రెండో కుమార్తె నిత్య అనాథైంది. ఈ ఘోర సంఘట నపై ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా తీవ్రంగా స్పందిం చి ఆదివారం తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుడు సుబ్బారావు భూమిపై వైసీపీ నాయకుడు కట్టా నారాయణ కన్నేసి, ఆక్రమించుకు న్నాడన్నారు. రెవెన్యూ అధికారుల అండతో ఆ భూమిని సొంతం చేసుకున్నాడన్నారు. రూ.కోట్లు విలువ చేసే భూమి ఆక్రమణకు గురికావడంతో సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని స్పష్టం చేశారు. దీని వెనుక ఎవరెవరున్నారో..గుర్తించి రట్టు చేయాలన్నారు. సీఎం అయినా సరే లెక్కచేయకుండా దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



## బడుగు బలహీన వర్గాలను వేధిస్తున్న సైకో

**మండపేట:** భూ హక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారని, రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆవేదన వక్తం చేశారు. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరంలో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాలా సుబ్బారావుకు చెందిన మూడెకరాల భూమి వైసీపీ పార్టీకి చెందిన నాయకులు లాక్కోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని, ప్రజల ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో చెప్పదానికి ఇదొక క్లాసిక్ ఉదాహరణ అని వివరించారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త మాధవరానికి చెందిన పాలా సుబ్బారావు అనే చేనేత కార్మికుడుకి సుబ్బారావు నాన్న పేరుతో ఒంటిమిట్ట గ్రామంలోని సర్వే నెం.2187/2, ఖాతా నెం.1712 లో ఉన్న 3.10 ఎకరాల భూమి కొత్తగా వస్తున్న తిరుపతి-కడప ఎక్స్ ప్రెస్ వే ప్రక్కనే ఉండటంతో దాని విలువ కోట్లలోకి వెళ్ళటంతో ఆ భూమిపై వైసీపీకి చెందిన కట్టా శ్రావణి కుటుంబం కన్నేసిందన్నారు. వెంటనే ఆ మండల ఎమ్మార్వోను ప్రలోభ పెట్టి ఆ మొత్తం భూమిని కట్టా శ్రావణి పేరు మీదకు మార్చుకున్నారన్నారు. ఒక పేద చేనేత కార్మికుడికి చెందిన మూడెకరాల భూమిని అధికారం అడ్డంపెట్టుకుని లాక్కోవడంతో మనస్థాపానికి గురైన సుబ్బారావు ఒంటిమిట్ట చెరువు ప్రక్కగా వెళుతున్న రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకోగా ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వైసీపీ ఏ విధంగా బీసీల భూములు లాక్కుంటున్నారో రాష్ట్రంలోని బీసీలు అర్థం చేసుకోవాలన్నారు. సుబ్బారావు మరణ వాఙ్మూలం చదువుతుంటే హృదయవిధారకంగా ఉందని వాపోయారు.




కొవ్వూరులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

## జగన్ భూదాహానికి బలైన మరో చేనేత కుటుంబం



**మంగళగిరి :** వైకాపా నాయకుల భూ దాహానికి ఓ చేనేత కుటుంబం బలైపోయిందని మంగళగిరి చేనేత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మూకుమ్మడిగా చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంపై ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ చేనేత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. పాల సుబ్బారావు భూమిని ఆన్‌లైన్‌లో మార్చిన వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ చేనేత కుటుంబ బలవన్మరణానికి జగన్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందన్నారు. భూ హక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారని చెప్పారు. జగన్ రెడ్డి చివరి మంత్రి వర్గంలో తీసుకువచ్చిన ఈ నల్లచట్టంతో జగన్ రెడ్డి, ఆయన ముఠా భూముల్ని ఇష్టారీతిన కొట్టేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. పాల సుబ్బారావు మరణవాఙ్మూలం చదువుతుంటే హృదయవిధారకంగా ఉందని వాపోయారు.

నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు మాట్లాడుతూ కొత్త మాధవరంలో వైసీపీ నాయకులు చేనేత కుటుంబాన్ని హింసించి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బలవన్మరణానికి పాల్పడిన చేనేత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి ప్రజల స్థిరాస్తులపై పడ్డారని మండిపడ్డారు.

మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందని వాపోయారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీల్లో ఉన్న 153 కులాల వారు సుఖ సంతోషాలతో లేరన్నారు. వైసీపీ గుండాలు, రౌడీలను బీసీల పైకి వదులుతున్నరని ధ్వజమేత్తారు. జగన్ రెడ్డి పాలనలో చేనేతలకు రక్షణ లేదన్నారు.

జగ్గారావు రాము మాట్లాడుతూ మూడు ఎకరాల భూమి కోసం వైసీపీ నాయకులు ముగ్గురిని బలి తీసుకున్నారని మండిపడ్డారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలు అంతా ఆలోచించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేనేతలపై అనేక దాడులు జరిగాయన్నారు. ముగ్గురు ఆత్మహత్యలకు కారకులైన వారికి శిక్ష పడే వరకు టీడీపీ తరుపున పోరాడతామన్నారు. వచ్చే ఎన్నికలలో బీసీలు అంతా ఏకమై జగన్‌ను ఇంటికి పంపించాలని కోరారు.

## ఎమ్మిగనూరులో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



**ఎమ్మిగనూరు:** పట్టణంలోని చేనేత సభ్యులు చేనేత మల్లికార్జున, మిన్నప్ప, దేవేంద్రప్ప, దామా నరసింహులు, పట్టా నాగరాజు, లక్ష్మన్న తదితర చేనేతల ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ యందు శనివారం కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్న వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలు స్థిరాస్థులను లాగేసుకునేందుకు అధికార పక్షం కుట్ర పన్నారనడానికి ఇంతకన్నా సాక్ష్యం ఇంకోటి అవసరం లేదని పేర్కొన్నారు. ఇది అధికార పార్టీ చట్టం చేసిన హత్యలు కావా? అని ప్రశ్నించారు.

## పెడన టీడీపీ నేతలు ఆందోళన



జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు రక్షణ కరువైందని మరోసారి రుజువు అయ్యిందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. ఆదివారం ఆత్మహత్య చేసుకున్న బాల సుబ్బారావు కుటుంబ సభ్యులకు నివాళులు అర్పిస్తూ స్థానిక గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కడప జిల్లా కొత్త మాధవరం చెందిన చేనేత కార్మికులు పాల సుబ్బారావు కుటుంబ సభ్యులతో ఆత్మహత్య కు పాల్పడటం అత్యంత బాధాకరమని, ఇది ముమ్మాటికి వైసిపి ప్రభుత్వ హత్యలేనని వేణుగోపాలరావు అన్నారు. వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని రికార్డులు తారుమారు చేసి బలహీన వర్గాలకు చెందిన ఆస్తుల్ని బలవంతంగా లాక్కోవడం జగన్ పార్టీకి అలవాటుగా మారిందని అన్నారు. సామాజిక న్యాయం అంటూ సొంత జిల్లాలోనే బలహీన వర్గాలకు మరియు చేనేత వర్గాలకు చెందిన వారిపై దాడులకు పాల్పడుతుంటే, జగన్మోహన్ రెడ్డి ఏమి సమాధానం చెబుతాడని అన్నారు గతంలో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్య అనే బీసీ నాయకుడిని అతి దారుణంగా హత్య చేశారని అన్నారు.

## ఇంకెంత మంది బీసీలను బలితీసుకుంటావ్ జగన్ రెడ్డీ

## ప్రశ్నించిన వీరంకి వెంకట గురుమూర్తి




**విజయవాడ (చైతన్యరథం):** జగన్ రెడ్డి పాలనలో జడలు విప్పిన ఫ్యాక్షనిజానికి ఇంకెంత మంది బీసీలను బలితీసు కుంటారని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి నిలదీశారు. వైసీపీ నేతల భూ కబ్జా, వేధింపుల కారణంగా కడప జిల్లాలో చేనేత కార్మికుడి పాల సుబ్బారావు కుటుంబం సామూహికంగా ఆత్మహత్యతో జగన్ రెడ్డి ప్రభుత్వ పతనానికి నాంది అని విజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మండిపడ్డారు. ఒకవైపు బడుగు బలహీన వర్గాల ప్రాణాలు తీస్తూ.. మరోవైపు ఉద్ధరిస్తున్నా అన్నట్లు చెప్పడానికి సిగ్గుండాలన్నారు. ఐదేళ్లుగా బడుగు బలహీన వర్గాల ప్రాణాలు తీయడం, వారి ఆస్తులు లాక్కోవడం,తప్పుడు కేసుల్లో ఇరికించడం తప్ప ఏం సాధించారని ప్రశ్నించారు. సొంత జిల్లాలోని బడుగు బలహీన వర్గా లప్రజల ఆస్తుల్ని కబ్జా చేసి, వారికి తెలియకుండా మరొకరి పేరుతో రిజిస్ట్రేషన్లు చేసి, ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగడం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి తెస్తున్న లాండ్ టైటిలింగ్ యాక్ట్‌కి ఒంటిమిట్ట ఘటన చిన్న మచ్చు తునక మాత్రమే. జగన్ రెడ్డి మళ్లీ అధకారంలోకి వస్తే ఇలాంటి ఆత్మహత్యలు ఇంకెన్ని జరుగుతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారు. నేటికీ నిందితులపై చర్యల్లేవు. ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారని గురుమూర్తి ధ్వజమేత్తారు.

## టీడీపీ కూటమిని గెలిపించండి

**జొన్నవాడ కామిక్షి అమ్మవారి ఆలయంలో వేమిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు**



నెల్లూరు చైతన్యరథం: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గం పరిధిలోని జొన్నవాడ కామిక్షి అమ్మవారికి వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే రాష్ట్రం బాగుంటుందని, కాబట్టే తాము టీడీపీలో చేరడం జరిగిందన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూడా ముఖ్యమేనని, జగన్ పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేదని, పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే యువతకు ఉపాధి లభిస్తోందని. గడిచిన ఐదేళ్లుగా చదువుకున్న యువత ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కోవూరు నుంచి ప్రశాంతిరెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

**టీడీపీ నేత దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు**



గుంటూరు (చైతన్యరథం): రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ పేర్కొన్నారు. నగరంలో ముస్లిం సోదరులు నిర్వహించిన పలు ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... తనకి మొదటి నుంచి మతసామరస్యం అంటే చాలా ఇష్టమని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో కఠినమైన ఉపవాస దీక్ష రోజున పాటిస్తూ ప్రజలు అందరూ బాగుండాలని ప్రార్థన చేస్తున్నాను ముస్లిమ్స్ సోదర సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు నెల మొత్తం ఉపవాస దీక్షలు ప్రత్యేక నమాజులు చేస్తూ భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకుంటారని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. నెలవంక చూసినప్పటి నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి అల్లా కృపకు పాత్రులు అవుతారన్నారు. ముస్లిం సోదరులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు.

## శ్రీకాళహస్తి మండలంలో బొజ్జల రిషితా రెడ్డి ఇంటింటి ప్రచారం



తొట్టంబేడు చైతన్యరథం: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామంలో ఇంటింటికి బొజ్జల కార్యక్రమం నిర్వహించారు. ఇంటికి వెళ్లి తన భర్త బొజ్జల సుధీర్ రెడ్డిని ఆదరించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు, తొట్టంబేడు మండలంలో రిషిత రెడ్డి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, చలపతి నాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటాచలం, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో వైసీపీకి కోలుకోలేని దెబ్బ: పరిటాల సునీత

**తెలుగుదేశం పార్టీ వైపు క్యూ కడుతున్న నాయకులు - చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు మండలాల నుంచి 65కుటుంబాల చేరికలు**



రాప్తాడు (చైతన్యరథం): ఎన్నికల సమయానికి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెంట ఆ పార్టీ నాయకులు ఎవరు ఉండే పరిస్థితి కనిపించడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి వస్తున్నారు. తాజాగా చెన్నే కొత్తపల్లి, ఆత్మకూరు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు. రామగిరి మండలం వెంకటాపురంలోని మాజీ మంత్రి పరిటాల సునీత నివాసంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి వచ్చిన వారందరికీ కండువాలు కప్పి సాధరంగా సునీత ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు ఎలాంటి గుర్తింపు లేదని పైగా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అక్కడ కొందరు నాయకులు పెత్తనం సాగుతోందని.. సామాన్యులకు ఎలాంటి ప్రాధాన్యత లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి పరిటాల సునీతతోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తమ పార్టీలోకి చేరినట్లు వారు స్పష్టం చేశారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ... రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కథ ఎప్పుడో ముగిసిందని అన్నారు. కేవలం వారు డిపాజిట్లు దక్కించుకునే ప్రయత్నం మాత్రమే చేస్తున్నారని అన్నారు ముఖ్యంగా ఆ పార్టీ నాయకులే వారి వెంబడి నడవటం లేదని సునీత అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో చేరికలు భారీగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలోకి రావాలనుకున్న వారెవరైనా ధైర్యంగా రావచ్చు అని ఆమె భరోసా ఇచ్చారు.

## సంక్షేమాంధ్రాకు ప్రతిరూపం టీడీపీ

**పత్తికొండలో కే.ఈ శ్యామ్ బాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ**



పత్తికొండ (చైతన్యరథం): సంక్షేమాంధ్రాకు నిలువెత్తు ప్రతిరూపం టీడీపీ అని కే.ఈ శ్యామ్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం యాదరాళ్ళ గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. దోచుకోవడం... దాచుకోవడం తప్ప వైసీపీ సాధించింది శూన్యమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదలు మరింత పేదరికంలో కూరుకుపోయారని... మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్... సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. రూ.10 లక్షల కోట్లు అప్పులు తెచ్చిన జగన్ ప్రభుత్వం... సంక్షేమాని రూ.2.50 లక్షల కోట్లు ఖర్చు చేయగా... మిగిలిన రూ.7.50 లక్షల కోట్లు ఎటు పోయాయని ప్రశ్నించారు. అప్పుపుట్టనిదే రోజు గడవని పరిస్థితుల్లో నేడు ఆంధ్రప్రదేశ్ దిగజారిపోయిందన్నారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనమైయాయని, రాష్ట్రాన్ని జగన్ హెూల్‌సెల్‌గా దోచుకుంటుంటే, ఆయన అనుయాయులు క్షేత్రస్థాయిలో ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ దోచుకుంటున్నారని శ్యామ్ బాబు ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా... పేదవాడికి సంక్షేమం అందాలన్నా టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగన్నగూడెంలో యదేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

**పి.ఎ.సి.ఎస్ భవనంపై వైఎస్ఆర్ భవన్ పేరు కొనసాగింపు - నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతల ఫిర్యాదు**



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో అధికారుల ఉదాసీనత వైఖరితో వైసీపీ నాయకుల ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ వచ్చిన రెండవ రోజునే గ్రామ సచివాలయం కార్యదర్శి ఆల కళ్యాణి ప్రోత్సాలంతో స్థానిక వైసీపీ నాయకులు సింగన్నగూడెం గౌడ బజారులో సిమెంటు రోడ్డు పనులకు తెరతీశారని... నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను నిలిపివేయాలని తాము కోరినప్పటికి అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. మరోవైపు రంగన్న గూడెంలోని నేతాజీ పి.ఎ.సి.ఎస్ భవనంపై ఉన్న వైఎస్ఆర్ అనేపేర్లను తొలగించలేదని. అదే గ్రామంలో ఇతర నాయకుల పేర్లు తొలగించిన సిబ్బంది వైసీపీ నాయకులకు చెందిన పేర్లను తొలగించలేదన్నారు. ప్రస్తుత సచివాలయ కార్యదర్శి ఆల కల్యాణి ప్రోత్సాలంతో స్థానిక పి.ఎ.సి.ఎస్ అధ్యక్షురాలు నాయకత్వంలో పలుచోట్ల వైసీపీ నేతల ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తున్నారని అన్నారు. స్థానిక వైసీపీ నాయకులు అండతో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరుగుతునే ఉన్నాయని. వాటిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వైసీపీ నేతల కనుసన్నల్లో నడుస్తున్న ఈ గ్రావెల్ మాఫియా కారణంగా గ్రామంలోని అంపాపురం సబ్ మైనర్ కాలువ దెబ్బతినడమే కాకుండా... గ్రామంలోని భూగర్భజలాలు పూర్తిగా అడుగుండి పోయాయన్నారు. సహజ వనరులు గ్రామ ప్రజలకు అందుబాటులో లేకుండా తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, సింగన్నగూడెం ఎంపీసీఎస్ అధ్యక్షురాలు మరీదు కృష్ణ కుమారి, గ్రామ ప్రముఖులు జంగం రాకేష్ ,కనకపల్లి శేషగిరిరావు, మండపాటి రాంబాబు, పల్లగాని వీరాంజనేయులు, కాట్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వాల్మీకి సంఘం నాయకులు

**- ఆహ్వానించిన ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు చైతన్యరథం: కందుకూరు పట్టణంలోని పలు వార్డులకు చెందిన వాల్మీకి సామాజిక వర్గం నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆదివారం నలబోతుల మురళి,జల్లి రంగస్వామి, పాలేటి హైమావతి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు,ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన కోరుకుంటున్న ప్రజలు: కోటంరెడ్డి

## - టీడీపీలో చేరిన వైసీపీ నేతలు, కార్యకర్తలు



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ పాలన పోవాలి... ప్రజా పరిపాలన రావాలని రాష్ట్రంలోని ప్రజలంతా భావిస్తున్నారని నెల్లూరు రూరల్ టీడీపీ ఇన్ ఛార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించే టీడీపీ కూటమిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, తిరుమలానగర్, కొత్తూరుకు చెందిన తురకా వెంకటేశ్వర్లు, చింతా దుర్గా ప్రసాద్ తదితరులు టీడీపీలో చేరారు. వారికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని 10కి 10 ఎమ్మెల్యే స్థానాలను టీడీపీ కూటమి ఘన విజయం సాధించబోతుందన్నారు. నెల్లూరు పార్లమెంటు నుంచి పార్లమెంటు సభ్యుడిగా పోటీచేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అద్భుత విజయం సాధించబోతున్నారని అన్నారు. మే 13న జగరబోయే ఎన్నికల్లో చరిత్ర సృష్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు కూకటి హరి బాబు యాదవ్, యానాదయ్య, అబీద సుల్తానా, జమీర్, ఓబుల్ రాజు, శేషయ్య, సుబ్బారావు, పెంచలయ్య, ప్రసాద్, ఢిల్లీ, మస్తానయ్య, మస్తాన్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం లోక్‌సభను గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తాం

## - బీకే పార్థసారథి



హిందూపురం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో హిందూపురం లోకసభ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకుని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందిస్తానని హిందూపురం పార్లమెంట్ టీడీపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బికే పార్థసారథి వ్యాఖ్యానించారు. ఆదివారం పెనుకొండ వై జంక్షన్ వద్ద నుండి జిల్లా టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇటీవల పేదలకు, పెత్తం దారులకు మధ్య యుద్ధమంటూ ప్రతిపక్షాలపై జగన్ అండ్ కో విమర్శలు గుప్పిస్తున్నారని.. జగన్ రెడ్డి అసలు పెత్తందారుడు అని అన్నారు. తనలో ఉన్న ఫ్యూడలిస్ట్ అవలక్షణాలన్నింటినీ ఎదుటి వారికి అంటగట్టి బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతోపెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కనీసం తమ ఎదుట నిలబడినా సహించలేని జగన్, ఆయన బ్యాచ్ ఈ మధ్య పేదలకు, పెత్తందారులకు యుద్ధం అంటూ ప్రతిపక్ష నేతలపై ఎదురు దాడి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని కోరారు.

# జగన్ పాలనలో అగమ్యగోచరంగా యువత భవిష్యత్తు

## రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ గూడూరి ఎరిక్షన్ బాబు - నియోజకవర్గ వాసులతో హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశం

యర్రగొండపాలెం (చైతన్యరథం) : జగన్మోహన్‌రెడ్డి పాలనలో యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని నియోజకవర్గ టీడీపీ నేత గూడూరి ఎరిక్షన్ బాబు వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్ కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ నందు యర్రగొండపాలెం నియోజకవర్గ ఐటీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పొదపాటి తేజస్వి ఆధ్వర్యంలో నియోజకవర్గ యువతతో పాటు నియోకవర్గ వాసులతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... "జగన్ చేతగాని పాలనతో 28శాతం నిరుద్యోగిత రేటుతో ఏపీని దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపాడు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి, మాటతప్పి జగన్ మడమ తిప్పాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలిస్తాం. ఉద్యోగాలు వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేల చొప్పున భృతి ఇస్తాం" అని ఎరిక్షన్ బాబు వ్యాఖ్యానించారు. నియోజకవర్గం నుండి వలసలు వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అందుకే మరో రెండు నెలల్లో వచ్చేది టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వమే కనుక వలసలను నివారించి యర్రగొండపాలెం నియోజకవర్గంలోనే ఉపాధి కల్పించి యువతకు మంచి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. యువత, ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి చాలా ఉపయోగకరమైన వారని, వైసీపీ ప్రభుత్వం యువతను పట్టించుకోకుండా డ్రగ్స్ కు అలవాటు చేసేలా చేస్తుందని, టీడీపీ అధికారంలోకి రాగానే డ్రగ్స్, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా చంద్రబాబు అభివృద్ధి చేసి యువతకు మంచి ఉపాధిని కల్పిస్తామని ఎరిక్షన్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి 2,500 మంది ఐటీ ఉద్యోగులు, ఓటర్లు హాజరయ్యి సమావేశాన్ని విజయవంతం చేశారు.



# కేశినేని శివనాథ్ (చిన్ని) గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

## - టీడీపీ నేత యేదుపాటి రామయ్య



విజయవాడ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని) ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని విజయవాడ 42వ డివిజన్ టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య కోరారు. సైకో పాలన అంతం కోసం ఏకతాటిపైకి వచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనమండలి సభ్యులు బుద్దా వెంకన్న, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరాలను మర్యాదపూర్వకంగా కలిసిన రామయ్య... నియోజకవర్గ స్థితిగతులపై చర్చించారు. కేశినేని చిన్నిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా ప్రజాధనం దోచుకున్న జగన్ రెడ్డి... సిద్ధం అంటూ హడావిడి చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకట్రావ్, 42వ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి సీతా చంద్రశేఖర్, తెలుగుయువత అధ్యక్షులు కాశి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో మరోసారి రెచ్చిపోయిన అధికార పార్టీ నేతలు

## - సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ కార్యకర్తపై దాడి



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గంలో వైసీపీ నేతల ఆగడాలు రోజురోజుకు శృతిమించిపోతున్నాయని, ఎన్నికల కోడ్ ను సైతం ఉల్లంఘిస్తూ పేట్రేగిపోతు న్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అండతో వైసీపీ కాలకేయులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తున్న వైనాన్ని టీడీపీకి చెందిన భాషా సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేశాడనే నేపంతో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భాషాపై దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతల దాడిలో గాయపడిన భాషాను ఆదివారం తంగిరాల సౌమ్య పరామర్శించి ఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నందిగామ నియోజకవర్గంలో రౌడీలు పేట్రేగిపోతున్నారని, సీ విజిల్ యాప్ లో ఫిర్యాదు చేసినందుకు దాడికి తెగబడటం సైకో ప్రవర్తను నిరద్యనమన్నారు. టీడీపీ కార్యకర్త భాషాపై 20 మంది వైసీపీ కార్యకర్తలు దాడి చేశారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు సైతం ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, దాడి జరుగుతున్న సమయంలో అక్కడున్న సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని సౌమ్య డిమాండ్ చేశారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కేశినేని శివనాథ్ (చిన్ని)

## తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మూల్పూరి సాయి కల్యాణి



గన్నవరం (చైతన్యరథం): విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ భాజపా, జనసేన బలపరిచిన తెదేపా అభ్యర్థిగా కేశినేని శివనాథ్(చిన్ని)ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సందర్భంగా ఆదివారంనాడు విజయవాడలోని కేశినేని చిన్ని గారి నివాసంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మూల్పూరి సాయి కల్యాణి, మూల్పూరి సురేందర్, మూల్పూరి సాయి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి, అభినందనలు తెలియజేసారు. అనంతరం సాయి కల్యాణి మాట్లాడుతూ, టీడీపీ బలోపేతంతో పాటుగా కులమతాలకు అతీతంగా ప్రజలకు, టీడీపీ శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉంటూ పేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, ఉచిత వైద్య శిబిరాలు వంటి అనేక కార్యక్రమాలు విజయవాడ పార్లమెంట్ పరిధిలో చేపట్టి చిన్ని ప్రజలకు మరింత చేరువ అయ్యారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో కేశినేని చిన్నిని అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించుకుంటే జిల్లా అభివృద్ధితో పాటుగా ప్రజా సమస్యలను ముందుండి పరిష్కరిస్తూ, యువతకు, కార్మికులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారందరికీ శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తారని పేర్కొన్నారు. భవవ నిర్మాణ కార్మికులతో పాటు రైతులు, రవాణా రంగ సమస్యలు పరిష్కరించేందుకు ముందుండి కృషి చేస్తారని తెలిపారు. కేశినేని చిన్నకి ప్రజలు ఓట్లు వేసి రికార్డ్ స్థాయిలో గెలిపించాలని సాయి కల్యాణి విజ్ఞప్తి చేశారు.

# జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాడతాను

## - టీడీపీ నేత కొలికపూడి శ్రీనివాస్



తిరువూరు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు తాను పోరాడతానని తిరువూరు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను అమరావతి ఉద్యమంలో చేసిన పోరాటం, ప్రభుత్వంపై చేసిన పోరాటాన్ని గుర్తించి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు తిరువూరు అభ్యర్థిగా అవకాశం కల్పించారని చెప్పారు. తిరువూరులో సాగు, తాగు నీటి సమస్య ఉందని చెప్పారు. తిరువూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగు నీరు, రైతులకు సాగు నీరు అందించే బాధ్యత తనదని చెప్పారు. దళిత బిడ్డలు ఉన్నత చదువులు చదివినా ఉపాధి లేక కూలీ పనులకు వెళ్తున్నారని చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే దళిత బిడ్డలు, వాడలు బాగుపడతాయని అన్నారు. చంద్రబాబుకు దళితులు అండగా నిలబడాలని కొలికపూడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**గుంటూరు తెలుగుయువత ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ - ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ నేతలు పెమ్మసాని, పిడుగురాళ్ల మాధవి**



గుంటూరు (చైతన్యరథం): స్వచ్ఛమైన రాజకీయాల కోసం యువత రాజకీయాల్లోకి రావాలని, రానున్న ఎన్నికల్లో గుంటూరు జిల్లా పరిధిలో ఎంపి అభ్యర్థితో పాటు 7 శాసనసభ స్థానాల్లో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తెలుగుయువత సైనికుల మాదిరిగా శ్రమించాలని గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు జిల్లా తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన "మీట్ & గ్రీట్" ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్, పిడుగురాళ్ల మాధవి, కోవెలమూడి రవీంద్ర తదితరులు హాజరైయారు. అనంతరం మాజీ ఎంపి జయదేవ్ గల్లా జన్మదినం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువతకు నేటి రాజకీయాల పట్ల నెగిటివ్ అభిప్రాయాలు ఉన్నాయని, ఆ అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ... యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఎంపీగా ప్రజాసేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్దఎత్తున ఉపాధితో పాటు ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే పదేళ్లకు సరిపడేలా ప్రణాళికలు రూపొందించామని, యువత సహకరిస్తే మరెన్నో అద్భుతాలు సృష్టించగలమని అన్నారు. రాజధాని పరిధిలో మూడు యూనివర్సిటీలు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, మరో 40 యూనివర్సిటీలు రాజధానికి రావడానికి సిద్ధంగా ఉండగా... జగన్ రద్దు చేయడంతో ఆగిపోయాయని అన్నారు.

పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో అకుంఠిత దీక్ష, దక్షలతో అందరం శ్రమించి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు కృషి చేస్తానని, కష్టపడ్డ ప్రతిఒక్కరికి గుర్తింపు గౌరవాన్ని ఇస్తూ అంకిత భావంతో ముందుకు సాగుతానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన పార్టీ తెలుగుదేశం ఒక్కటేనని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీల అభ్యున్నతి సంక్షేమం కోసం కృషి చేసిన నేత ఆనాడు ఎన్టీఆర్ అయితే నేడు చంద్రబాబు ఒక్కడే నన్నారు.

కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమలో గళ్ళా మాధవిని సొంత తోబుట్టువులా ఆదరించి ఒక బీసీ మహిళను అఖండ మెజారిటీతో గెలిపించి భారీ విజయాన్ని అందించాలని... అందుకు తన వైపు నుండి ఎటువంటి సహాయ సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఎంతోమంది యువతను కేసులతో మానసిక వేధింపులతో ఇబ్బందులు పెట్టిందని అన్నారు. అయినా తెలుగుయువత ఎక్కడా వెనకడుగు వేయకుండా ఇప్పటివరకు వెన్నుచూపని పోరాటం చేయడం జరిగిందని, భవిష్యత్తులో సైతం రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత భవితను చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియా

**మండిపడ్డ పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ**



నరసాపురం (చైతన్యరథం): టీడీపీ హయాంలో ఏపీ పెట్టుబడుల ఆకర్షణలో మొదటి స్థానంలో ఉంటే... సీఎం జగన్‌రెడ్డి హయాంలో గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానానికి చేరుకుందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నరసాపురంలోని ఆమె నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికిన వాటి మూలాలు ఏపీలో బయటపడటం బాధాకరమన్నారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారని అన్నారు. ఇప్పుడు ఏకంగా డ్రై ఈ సెట్‌తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సిబిఐ తన నివేదికలో పేర్కొందని ఆమె తెలిపారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ళ ప్రజల ఇళ్ళు, ఒళ్ళు ప్రాణాలు జగన్ నాశనం చేశాడని, ఇప్పుడు గంజాయి డ్రగ్స్ కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్ గా మారుస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి దోపిడిని యువత ప్రశ్నించకుండా నిలదీయకుండా ఉండటం కోసం మత్తులో దించి... గంజాయి, క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నాడని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగుదేశంపార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతకైనా దిగజారుతుందనడానికి ఇదొక ఉదాహరణని ఆమె అన్నారు. డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉందని అందుకే వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారని రాజ్యలక్ష్మి ఎద్దేవా చేశారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎం.పి విజయ సాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటని ఆమె ప్రశ్నించారు. నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటెనయిర్ తో జగన్ అండ్ కో మోసం బట్టబయలయిందని , దీని మీద సమగ్ర విచారణ జరిపించాలని రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి, కంభాల వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబం బలవన్మరణానికి జగన్‌దే బాధ్యత

**- టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



మైలవరం (చైతన్యరథం): చేనేత కుటుంబం బలవన్మరణానికి జగన్‌రెడ్డిదే బాధ్యత అని ఏపీ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేకనే చేనేత కుటుంబం చనిపోయింది.. బీసీల ఆస్తులను కబ్జా చేసి ఇదేమని ప్రశ్నిస్తే బలి తీసుకుంటున్నారు ఆరోపించారు. బీసీలంటే జగన్‌రెడ్డికి గిట్టదు.. ఐదేళ్లుగా బీసీల ఆస్తులను కబ్జా చేస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలను అణగదొక్కేస్తున్నారు. సామాజిక న్యాయం మాటలకే పరిమితమా జగన్ రెడ్డీ? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత. వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవా చేశారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేస్తున్నారు. వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేపోయింది అని అవేదన వ్యక్తం చేశారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారు. నేటికీ నిందితులపై చర్యల్లేవ్. ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారు. నంద్యాలలో అధికార పార్టీ దౌర్జన్యానికి మైనారిటీ సలాం కుటుంబ సభ్యులు రైల్వే ట్రాక్ పై ఎలా చనిపోయారు మన కళ్ళ ముందు కనబడుతుంది మళ్లీ ఈరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదని చేనేత కుటుంబం బలవన్మరణంతో రుజువైందిన్నారు. ఒంటిమిట్ట మండలంలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య ను రాష్ట్రం మొత్తం ఖండిస్తుందన్నారు. తాత ముత్తాతలు ఇచ్చిన ఆస్తులపై కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మలేసుకుంటున్నారంటే ప్రచార పిచ్చి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. వైసీపీ నేత భూదాహానికి, రెవెన్యూ అధికారుల అడ్డగోలు వ్యవహారాలకు ఆ కుటుంబం బలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## సామాజిక న్యాయమంటే బడుగు బలహీన వర్గాలను బలి తీసుకోవడమేనా?

**- మండిపడ్డ ముత్తుముల అశోక్ రెడ్డి**



గిద్దలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదన్న విషయం రాజంపేట గ్రామంలో చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి భూ అక్రమణలకు బీసీ చేనేత కుటుంబం బలన్మరణం పొందటం చాలా బాధాకరమని, రోజు రోజుకు జగన్ రెడ్డి అనుచరుల అరాచకాలు శృతి మించుతున్నాయన్నారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డీ? ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత అని, వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. జగన్‌రెడ్డి సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునన్నారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేసి, వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేక సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని... బడుగు, బలహీన వర్గాలంటే జగన్‌రెడ్డికి చిన్నచూపు అని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను టార్గెట్ చేసి వేధిస్తుందన్నారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్న ఆయన... కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారని అన్నారు. నేటికీ నిందితులపై చర్యల్లేవని, ఈ సంఘటన మరువక ముందే ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


మేనిఫెస్టో తనకి బైబిల్ అని
సొల్లు కబుర్లు చెప్పిన జగన్
TEAM YELLOW
సంపూర్ణ మద్యపాన నిషేదం అని చెప్పి...
J – బ్రాండ్ మద్యం అమ్ముతున్నాడు..
DAYS
49
#ByeByeJagan